మొదటి పేజి తరువాయి

## గాజాలో శాంతి పరిరక్షణకు పాకిస్థాన్ సైన్యం

ఈ సైన్యం కీలక పాత్ర పోషించనుంది. ఈ సైనిక మోహరింపునకు ప్రతిఫలంగా పాకిస్థాన్‌కు అమెరికా, ఇజ్రాయెల్ నుంచి భారీ ఆర్థిక ప్రోత్సాహకాలు అందనున్నాయని తెలుస్తోంది. పాక్ దళాలు ఇజ్రాయెల్, గాజాలోని ఇతర మిలిటెంట్ గ్రూపుల మధ్య బఫర్ ఫోర్స్‌గా పనిచేస్తాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ పరిణామం సున్నితమైనదే అయినా, వ్యూహాత్మకంగా ప్రయోజనకరమని ఇజ్రాయెల్ మీడియా విశ్లేషిస్తోంది. కాగా, ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక కార్యకలాపాలకు అత్యధికంగా సైన్యాన్ని పంపే దేశాల్లో పాకిస్థాన్ ఒకటిగా ఉంది. ఇప్పటికే ఆఫ్రికా, ఆసియా ఖండాల్లో ఐరాస మిషన్ల కింద 2 లక్షల మందికి పైగా పాక్ సైనికులు సేవలు అందించారు.

## మాజీ మంత్రి హరీశ్ రావు ఇంట విషాదం

ఈ సందర్భంగా లోకేశ్ స్పందిస్తూ, "తెలంగాణ మాజీ మంత్రి హరీశ్ రావు గారి తండ్రి తన్నీరు సత్యనారాయణ గారి మృతి బాధాకరం. వారికి అశ్రు నివాళులు అర్పిస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారు. హరీశ్ రావు కుటుంబ సభ్యులందరికీ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు లోకేశ్ తెలిపారు. ఈ కష్టకాలంలో వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

## మోదీ- నీతీశ్ ప్రభుత్వం బిహార్?
## యువత ఆకాంక్షల గొంతు నొక్కేసింది

ప్రభుత్వమే బాధ్యత వహిస్తుంది. గత 20ఏళ్లుగా మోదీ-నీతీశ్? ప్రభుత్వం తమ ఆకాంక్షలను ఎలా అణచివేసిందో, రాష్ట్రాన్ని ఎలా అగాధంలోకి నెట్టిందో బిహార్ యువతకు బాగా తెలుసు. విద్యా రంగంలో 9 నుంచి 10 తరగతుల్లో డ్రాపౌట్ రేటు పరంగా బిహార్ 29 రాష్ట్రాల్లో 27వ స్థానంలో ఉంది. 11, 12 తరగతుల్లో నమోదు రేటులో 29 రాష్ట్రాల్లో 28వ స్థానంలో ఉంది. మహిళా అక్షరాస్యతలో 29 రాష్ట్రాల్లో 28వ స్థానంలో ఉంది. ఉద్యోగ, సేవా రంగంలో ఉపాధి పరంగా బిహార్ 21వ స్థానంలో ఉంది. పరిశ్రమలు, తయారీ రంగంలో 23వ స్థానంలో ఉంది. శిశు మరణాల రేటు, భీమా పథకాల ద్వారా ఆరోగ్య కవరేజీలో బిహార్ 29 రాష్ట్రాల్లో 27వ స్థానంలో ఉంది. గృహాల్లో మరుగుదొడ్లు అందుబాటులో ఉన్న రాష్ట్రాల జాబితాలో 29వ స్థానంలో ఉంది. మానవాభివృద్ధి సూచిక పరంగా బిహార్ 27వ స్థానంలో ఉంది. ఇక తలసరి ఆదాయం పరంగా 25వ స్థానంలో ఉంది. ఇవి కేవలం సంఖ్యలు మాత్రమే కాదు. 'డబుల్ ఇంజిన్' సర్కార్? బిహార్‌ను పురోగతి నుంచి ఎంత వెనక్కి లాగుతుందో చూపించే అద్దం లాంటింది.

### రాహుల్? గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత

"నేను కలిసిన బిహారీ యువకులు అందరూ చాలా ప్రతిభావంతులు, ఇంకా తెలివైనవారు. వారి సామర్థ్యం, కృషితో ఎక్కడైనా రాణించగలరు. కానీ ప్రభుత్వం వారికి అవకాశాలకు బదులుగా నిరుద్యోగం, నిరాశను కల్పించింది. ఇప్పుడు మార్పు కోసం, బిహార్ గౌరవాన్ని తిరిగి రగిలించడానికి సమయం ఆసన్నమైంది. న్యాయం కోసం మహాగఠ్?బంధన్ సంకల్పానికి తిరిగి మద్దతు ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది." అని రాహుల్ గాంధీ అన్నారు. దిల్లీలో చదువుతున్న బిహార్ విద్యార్థులతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడారు. చదువుల కోసం రాష్ట్రం నుంచి ఎందుకు బయటకు వెళ్లాల్సి వచ్చింది అని ప్రశ్నించగా, అక్కడి యువత రాష్ట్రంలోని విద్యా సంస్థల పరిస్థితిని రాహుల్?కు వివరించారు. ముఖ్యంగా బిహారీ అనే పదాన్ని ఇక్కడి విశ్వవిద్యాలయాల్లో దూషణకు, దుర్వినియోగానికి ఉపయోగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు 243 మంది సభ్యులు కలిగిన బిహార్ అసెంబ్లీకి ఇప్పటికే ఎన్నికల నోటిఫికేషన్? విడుదలైంది. నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరగనుండగా, ఫలితాలు నవంబర్ 14న వెల్లడికానున్నాయి.

## మొంథా తుపాను... కేంద్ర
## మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక ఆదేశాలు

ఢిల్లీ : 'మొంథా' తీవ్ర తుపాను ముంచుకొస్తున్న నేపథ్యంలో భారత రైల్వే శాఖ అప్రమత్తమైంది. తక్షణ చర్యలు చేపట్టేందుకు వీలుగా తెలుగు రాష్ట్రాలు, ఒడిశాలో డివిజనల్ వార్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలైన దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైల్వే శాఖ సర్వసన్నద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రత్యేకించి విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం డివిజన్ల పరిధిలో అవసరమైన యంత్రాలు, సామగ్రితో పాటు సిబ్బందిని తక్షణమే అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. తుపాను వల్ల ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి తీసుకుంటున్న చర్యలపై అధికారుల నుంచి నివేదిక కోరారు. తుపాను పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తక్షణం స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. తుపాను కారణంగా రైళ్ల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించాలని కూడా ఆయన పేర్కొన్నారు.

### సొంత జిల్లాకు సీఎం తీరని అన్యాయం చేస్తున్నారు: కవిత

జడ్చర్ల, అక్టోబర్ 28: జడ్చర్ల, అక్టోబర్ 28: సొంత జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి తీరని అన్యాయం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన కరివెన రిజర్వాయర్‌ను సందర్శించి మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చారిత్రక అన్యాయం చేస్తున్నారని.. జిల్లా ప్రజలు ముఖ్యమంత్రిని, కాంగ్రెస్ పార్టీని క్షమించరని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌లను సుప్రీంకోర్టు సస్పెన్షన్‌లో పెట్టినా.. రివ్యూ పిటిషన్ వేయకపోవటం దారుణమని పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ ప్రాజెక్ట్‌ల పర్మిషన్ ఆపేసి లిస్ట్ లోంచి తీసేసిందని.. అయినా కూడా కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవటం లేదన్నారు. వెంటనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఇవాళ మహబూబ్ నగర్ జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. కృష్ణానది, మహబూబ్ నగర్ జిల్లాకు నీరిచ్చే వరప్రదాయని అని కొనియాడారు. అలాంటి కృష్ణానదిలో తెలంగాణ సిద్ధించిన తర్వాత పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ డిజైన్ చేసుకోవటం జరిగిందని చెప్పారు. కేసీఆర్ హయాంలోనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పనులు 80 శాతం పూర్తి అయ్యాయని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా సరే ప్రాజెక్ట్ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని విమర్శించారు. ఉదండాపూర్, కరివెనలో ఒక తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నార్లపూర్ నుంచి ఏదెల వరకు వచ్చే టన్నెల్ పనులను చేయటం లేదన్నారు. ఒక పక్క ఉన్న నీళ్లను వాడుకోవటం లేదని.. మరో పక్క ఆల్మట్టి ఎత్తు పెంచితే మాట్లాడటం లేదని దుయ్యబట్టారు. తక్షణమే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## ఏం చేయబోతున్నామో డిసెంబర్ 9వ చెప్తా: CM లవంత్

కార్మిక సంఘాల అసోసియేషన్ కోసం భవన్ నిర్మాణానికి ఆర్థిక సాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఫ్యూచర్ సిటీలో సినీ ఫైటర్స్‌కు ట్రైనింగ్ స్థలం కేటాయిస్తామని కీలక ప్రకటన చేశారు. నవంబర్ చివరి వారంలో సినీ కార్మికులతో మాట్లాడుతాం.. సినీ కార్మికుల కోసం ఏం చేస్తామో డిసెంబర్ 9వ తేదీన ప్రకటిస్తామని అన్నారు. తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి ఇతర ఇండస్ట్రీలు నేర్చుకునేలా తయారు చేస్తా అని తెలిపారు.

## హైదరాబాద్‌లో కబ్జా నుంచి
## 1.27 ఎకరాల స్థలాన్ని కాపాడిన హైడ్రా

కర్మన్‌ఘాట్‌లోని హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో 1.27 ఎకరాల పార్కును కబ్జా చేశారంటూ స్థానిక అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. లే అవుట్‌లో పార్కు స్థలంగా చూపించి, ఆ తర్వాత ప్లాట్లుగా విక్రయిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో విచారిణ జరిపి ఆక్రమణలను తొలగించారు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ఆక్రమణకు గురికాకుండా కాపాడినట్లు తెలియజేస్తూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. అదేవిధంగా, శేరిలింగంపల్లి జోన్, చందానగర్ సర్కిల్ పరిధిలోని గంగారాం కాలనీలో సుభాష్ నగర్ పేరుతో 1974లో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ లే అవుట్ వేసింది. ఇందులో 700 గజాల స్థలాన్ని ప్రజావసరాల కోసం కేటాయించారు. పేద ప్రజల కోసం ఉద్దేశించిన లే అవుట్‌లో కొందరు బడాబాబులు ఆక్రమణలకు పాల్పడ్డారు. ప్రజావసరాల కోసం కేటాయించిన స్థలాన్ని ప్లాటుగా మార్చారు. ఈ ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ అక్కడి నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా, హైడ్రా అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.

## తుఫాన్ తర్వాత కూడా అప్రమత్తంగా ఉండాలి

సీఎం ఆదేశించారు. వారు గ్రామాల్లో ఉంటే ప్రజలకు నమ్మకం కలుగుతుందన్నారు. కాలువలు, చెరువులు, రోడ్లకు ఎక్కడైనా కోతలు, గండ్లు పడ్డాయా అనే అంశంపై రాత్రిపూట కూడా పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. తుఫాన్ తీరం దాటిన తర్వాత శాఖలవారీగా నష్టం అంచనా నివేదికలను సిద్ధం చేసుకోవాలని, ప్రాథమిక అంచనాలను కేంద్ర ప్రభుత్వానికి వీలైనంత త్వరగా పంపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తుఫాన్ ప్రభావం తగ్గగానే యుద్ధ ప్రాతిపదికన విద్యుత్‌ను పునరుద్ధరించాలని మంత్రి లోకేశ్ సూచించారు. ఏలేశ్వరం రిజర్వాయరు, బుడమేరు తదితర వాగుల్లో ప్రవాహాలపై సీఎం ఆరా తీశారు. వరద నిర్వహణకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సీఎం సూచించారు.

మీరే ప్రభుత్వ ప్రతినిధులు..

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో గ్రామ/, వార్డు సచివాలయాల సిబ్బందితోనూ ఆర్‌టీజీఎస్ నుంచి సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామాల్లో ప్రభుత్వ ప్రతినిధులు గ్రామ/వార్డు సచివాలయాల సిబ్బందే. బాధితులకు తక్షణ సాయం అందేలా చూడాలి. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన చోట వెంటనే పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలి' అని ఆదేశించారు.

# సమస్యలు పరిష్కారం కావాలి - కొత్త ఇబ్బందులు రావద్దు

మొదటి పేజి తరువాయి



జిల్లాల పునర్‌వ్యవస్థీకరణపై చంద్రబాబు జిల్లాల పునర్‌వ్యవస్థీకరణపై మంత్రివర్గ ఉపసంఘంతో సీఎం చంద్రబాబు సమీక్ష - ప్రజల అవసరాలు, పాలనా సౌలభ్యం అజెండాగా చర్చ

అమరావతి : రాష్ట్రంలో చేపట్టిన జిల్లాల పునర్వ్యవస్థీకరణతో ప్రజల ఆకాంక్షలు నెరవేరి, పరిపాలనా సౌలభ్యం కలగాలని మంత్రులు, అధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన కొత్త జిల్లాల ఏర్పాటుతో తలెత్తిన సమస్యలు పరిష్కారం కావాలని, అదే సమయంలో కొత్త ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా చూసుకోవాలని దిశానిర్దేశం చేశారు. త్వరలో మరో సమావేశం నిర్వహించి మరింత లోతుగా అధ్యయనం చేయాలని మంత్రి వర్గ ఉపసంఘానికి సూచించారు. వీలైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాల పునర్వ్యవస్థీకరణపై ఈ ఏడాది జూలై 22న ఏడుగురు సభ్యులతో మంత్రివర్గ ఉపసంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనిపై సచివాలంయలో నిర్వహించిన సమీక్షకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు ఉప సంఘంలోని మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, అనిత, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. మంత్రులు, జిల్లా కలెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రాథమిక నివేదిక సిద్ధం చేశామని మంత్రులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలిపారు. అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజన: గత ప్రభుత్వంలో అశాస్త్రీయంగా జరిగిన కొత్త జిల్లాల ఏర్పాటును సరిదిద్దేలా జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణకు సంబంధించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపైనా, కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపైనా సీఎం చర్చించారు. కొత్త జిల్లాల ఏర్పాటుపై గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం ప్రాంతీయ విభేదాలకు కారణమైందని, ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదని సీఎం చంద్రబాబు విమర్శించారు. భవిష్యత్‌లో చేపట్టే నియోజకవర్గాల పునర్విభజనను దృష్టిలో పెట్టుకుని జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరగాలని నిర్దేశించారు. రెవెన్యూ డివిజన్ల పునర్వ్యవస్థీకరణను ప్రత్యేకంగా చేపట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు. పోలవరం పూర్తయిన తర్వాత ముంపు మండలాల ప్రజలు ఏ రెవెన్యూ వార్డు, ఏ నియోజకవర్గంలో ఉంటారనే దానిపైనా అధ్యయనం చేసి దానికి అనుగుణంగా పునర్వ్యవస్థీకరణ జరపాలని సూచించారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు ఆ ప్రాంత చిరకాల వాంఛ అని సీఎం ప్రస్తావించారు. తమ పరిశీలనకు వచ్చిన అంశాలను, ఆయా వర్గాల అభిప్రాయాలను మంత్రులు ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణపై మంగళవారం జరిగిన తొలి సమావేశంలో పలు అంశాలు చర్చించిన సీఎం ప్రతిపాదనలపై తదుపరి చర్చలకు మరోసారి సమావేశం అవుదామని తెలిపారు.

# ఏపీ తీరం వైపు దూసుకొస్తున్న మొంథా తీవ్ర తుఫాను

మొదటి పేజి తరువాయి



రాకపోకలను నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. తుపాను దృష్ట్యా ప్రజలు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ) సూచించింది.మంగళవారం మధ్యాహ్నం నాటికి ఈ తుపాను గడిచిన ఆరు గంటల్లో గంటకు 10 కిలోమీటర్ల వేగంతో కదిలింది. ప్రస్తుతం మచిలీపట్నానికి 110 కిలోమీటర్లు, కాకినాడకు 190 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 280 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది మంగళవారం రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. తీరం దాటే సమయంలో గంటకు 90-100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, గరిష్ఠంగా 110 కిలోమీటర్ల వేగానికి చేరుకోవచ్చని తెలిపింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్‌టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) కేంద్రంలో తుపాను ప్రభావంపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, అనిత, నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తుపాను తీరానికి సమీపిస్తుండటంతో దాని ప్రభావం ఇప్పటికే కోస్తా జిల్లాలపై మొదలైందని అధికారులు సీఎంకు వివరించారు. కాకినాడ, మచిలీపట్నం, విశాఖ తీర ప్రాంతాల్లో వర్షాలు, గాలుల తీవ్రత అధికంగా ఉందని తెలిపారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గత తుపానుల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి, అందుకు తగినట్లుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. తుఫాను తీరం దాటే కాకినాడ, పరిసర ప్రాంతాలకు జాతీయ విపత్తు స్పందన దళం , రాష్ట్ర విపత్తు స్పందన దళం బృందాలను వెంటనే పంపాలని ఆదేశించారు. గాలులు, వర్షాల తీవ్రతను ముందుగానే అంచనా వేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లను పూర్తిస్థాయిలో అప్రమత్తం చేశామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సీఎంకు తెలిపారు. విశాఖపట్నంతో పాటు ఉమ్మడి గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. మరోవైపు, కోస్తాంధ్ర, యానాం, తెలంగాణ, రాయలసీమల్లోని పలుచోట్ల 21 సెంటీమీటర్లు లేదా అంతకంటే ఎక్కువ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

# తరుముకొస్తున్న 'మొంథా' తీవ్ర తుపాను.. పవన్ కల్యాణ్ తో కలిసి సీఎం చంద్రబాబు సమీక్ష

మొదటి పేజి తరువాయి

భారీ వర్షాల కారణంగా వాగులు ఆకస్మికంగా పొంగిపొర్లే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. మంగళవారం అమరావతిలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి మొంథా తుపాను ప్రభావం, ప్రభుత్వ సన్నద్ధతపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

### తీరం దాటే ప్రాంతంపై ప్రత్యేక దృష్టి

ప్రస్తుతం మొంథా తుపాను అత్యంత వేగంగా తీరానికి సమీపిస్తోందని, ఈ అర్ధరాత్రికి కాకినాడకు దక్షిణంగా తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటికే కాకినాడ, మచిలీపట్నం, విశాఖపట్నం సహా పలు తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, తుపాను తీరం దాటే అవకాశం ఉన్న కాకినాడ పరిసర ప్రాంతాలకు తక్షణమే మరిన్ని ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను తరలించాలని ఆదేశించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యంత్రసామాగ్రి, కమ్యూనికేషన్ పరికరాలు, అత్యవసర బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గడచిన అనుభవాలను, ముఖ్యంగా హుద్‌హుద్ తుపాను సృష్టించిన విధ్వంసాన్ని గుర్తుచేసుకుంటూ, అప్పటి స్ఫూర్తితో కేవలం నాలుగు రోజుల్లోనే ప్రజలను గట్టెక్కించామని, అదే పట్టుదలతో ఇప్పుడు పనిచేయాలని పిలుపునిచ్చారు.

### క్షేత్రస్థాయిలో పక్కా సమాచారం ఉండాలి

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎంత విస్తీర్ణంలో నీరు నిలిచింది, ఏయే వాగులు పొంగే ప్రమాదం ఉందో కచ్చితమైన అంచనాలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా క్షేత్రస్థాయి నుంచి ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సోమవారం నుంచి భారీ వర్షాలు నమోదవుతున్నందున ఎర్రకాలువకు ఎగువ నుంచి ఆకస్మిక వరద ప్రవాహం వచ్చే ప్రమాదం ఉందని, ఆ ప్రాంతంలో అధికార యంత్రాంగం పూర్తి సన్నద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.

### డ్రోన్లతో పర్యవేక్షణ, తక్షణ పునరుద్ధరణ

తుపాను ప్రభావంతో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 43 వేల హెక్టార్లలో పంట నీట మునిగిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా కోనసీమ, ప్రకాశం, నంద్యాల, కడప, తూర్పుగోదావరి జిల్లాల్లో పంట నష్టం ఎక్కువగా ఉందని వివరించారు. ఈ సందర్భంగా పంట నష్టం వివరాలను రైతులు నేరుగా ప్రభుత్వానికి పంపేలా వ్యవసాయ శాఖ రూపొందించిన యాప్‌లో మార్పులు చేయాలని సీఎం సూచించారు. డ్రోన్ల ద్వారా ముంపు ప్రాంతాలను, గాలుల కారణంగా కూలిపోయిన చెట్లు, విద్యుత్ స్తంభాలు, టవర్లను గుర్తించి తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాల్లోని 1.92 కోట్ల మందికి మొబైల్ ఫోన్ల ద్వారా హెచ్చరిక సందేశాలు పంపామని, 2,703 జనరేటర్లను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. అత్యవసర కమ్యూనికేషన్ కోసం పోలీస్ శాఖ 81 టవర్లతో వైర్‌లెస్ వ్యవస్థను ఏర్పాటు చేసిందని వివరించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. తుపాను కారణంగా రోడ్లపై చెట్లు, స్తంభాలు



కూలిపోయి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు... అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో తాను ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నానని, యంత్రాంగమంతా క్షేత్రస్థాయిలో ఉందని మంత్రి నారా లోకేశ్ సీఎంకు తెలిపారు. రాయలసీమలో ప్రస్తుతం వర్షాలు లేనందున కృష్ణా నది ప్రవాహాలను అక్కడి చెరువులకు మళ్లించి, ఒక్క టీఎంసీ నీటిని కూడా వృథా చేయవద్దని జలవనరుల శాఖ అధికారులకు చంద్రబాబు సూచించారు. ఈ సమీక్షలో మంత్రులు అనిత, నారాయణ, అనగాని సత్యప్రసాద్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రైతులకు గుడ్ న్యూస్.. ఎరువులపై కిషన్‌రెడ్డి కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి



ఢిల్లీ, అక్టోబరు 28 : ఎరువుల ఉత్పత్తి కంపెనీలకు న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలన్న కేంద్ర కేబినెట్ నిర్ణయంపై.. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ఇవాళ(మంగళవారం) పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం గత 11 ఏళ్లుగా కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఈ క్రమంలో ఇవాళ(మంగళవారం) కేంద్ర కేబినెట్ మరో చారిత్రక నిర్ణయం తీసుకుందని తెలిపారు. రైతులపై ఎరువుల ధరలు భారం పడకుండా, ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రూ.37,952 కోట్ల న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలని నిర్ణయించిందని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి . అంతర్జాతీయంగా వివిధ కారణాలతో ఎరువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ.. ఈ ధరల ప్రభావం ఏమాత్రం రైతులపై పడకుండా చర్యలు తీసుకుంటోందని చెప్పుకొచ్చారు. ఈ ప్రయత్నంలో భాగంగా.. ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై పడుతున్న భారాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తోందని వెల్లడించారు కిషన్‌రెడ్డి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో ఇవాళ సమావేశమైన కేంద్ర కేబినెట్.. 2025-26 రబీ సీజన్‌కు సంబంధించి.. డై అల్యూమినియం ఫాస్పేట్ మోనో అల్యూమినియం ఫాస్పేట్ మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ , ట్రిపుల్ సూపర్ ఫాస్పేట్ , 3 గ్రేడ్స్ ఆఫ్ సింగిల్ సూపర్ ఫాస్పేట్ పొటాష్ డెరైవ్‌డ్ మొలాసెస్ అల్యూమినియం సల్ఫేట్ వంటి దాదాపు 28 ఫెర్టిలైజర్స్‌ను ఉత్పత్తి చేసే కంపెనీలకు (న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ) అమలు చేయాలని నిర్ణయించిందని వివరించారు కిషన్‌రెడ్డి. ఇందుకోసం.. అంతర్జాతీయంగా పెరిగిన ధరలతో ఈ ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై భారం పడకుండా.. లో భాగంగా.. 2025 - 2026 రబీ సీజన్ కోసం రూ.37,952 కోట్లు కేటాయిస్తున్నట్లు కేబినెట్ నిర్ణయించిందని వెల్లడించారు. ఇది ఎరువులు ఉత్పత్తి కంపెనీలకు కూడా భారం పడకుండా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పుకొచ్చారు కిషన్‌రెడ్డి . కరోనా సమయంలో అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్పటికీ.. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, దీని ప్రభావం రైతులపై పడకుండా.. ఆ భారాన్ని కేంద్రమే భరించిందని స్పష్టం చేశారు. దీంతో.. రూ.1,350లకే.. 50 కేజీల బస్తా రైతుకు అందిందని వివరించారు. ఆ తర్వాత కూడా.. ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ ధర పెరగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. కరోనానంతర పరిస్థితుల్లోనూ, అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల కారణంగా.. ఎరువుల తయారీ కంపెనీలపై ఆర్థికభారాన్ని కేంద్ర ప్రభుత్వం తగ్గిస్తోందని చెప్పుకొచ్చారు కిషన్‌రెడ్డి . దీనికితోడు, 2025 సంవత్సరానికి గానూ.. మార్చ్, జూలై నెలల మధ్యలో అంటే.. 5 నెలల్లోనూ.. ఫర్టిలైజర్ల ఇన్‌పుట్ కాస్ట్ దాదాపు 25శాతం వరకు (ఉదాహరణకు మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ - పెరిగిందని తెలిపారు. ఈ భారం ఎరువుల ఉత్పత్తుల కంపెనీలపై పడకుండా.. ద్వారా.. పరిహారం అందించేందుకు కేంద్రప్రభుత్వం దశలవారిగా నిధులను విడుదల చేస్తోందని వెల్లడించారు. ఇవాళ్టి కేంద్ర కేబినెట్ రూ. 37,952 కోట్లను 2025-26 రబీ సీజన్ కోసం విడుదల చేయాలని నిర్ణయంచడాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి .ఎలాంటి పరిస్థితుల్లోనైనా.. మన రైతులకు ఎరువుల కొరత ఉండకూడదనే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం ఆలోచన చేస్తోందని చెప్పుకొచ్చారు. ఇందులో భాగంగానే.. రష్యా - ఉక్రెయిన్ యుద్ధ సమయం, ఆ తర్వాత నెలకొన్న జియోపొలిటికల్ సమస్యల సందర్భంలోనూ.. ఎరువుల కొరత దేశంలో లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. దీని వల్ల తెలంగాణ రైతులకు కూడా మేలు జరుగుతోందని చెప్పుకొచ్చారు కిషన్‌రెడ్డి.తెలంగాణలోనూ.. రైతుల అవసరాలకు అనుగుణంగా సరిపోయే యూరియాను కేంద్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని స్పష్టం చేశారు. 2025 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి.. 9.8 లక్షల మెట్రిక్ టన్నుల డిమాండ్ ఉండగా.. కేంద్ర ప్రభుత్వం.. 10.28 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను అందుబాటులో ఉంచిందని వెల్లడించారు. మొత్తంగా 9.79 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్ముడైనట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలిపిందని అన్నారు. గతేడాది ఖరీఫ్‌తో పోలిస్తే.. 13వేల మెట్రిక్ టన్నుల ఎక్కువగా అమ్ముడయ్యాయని వివరించారు. వివిధ రాష్ట్రాల్లోని ఎరువుల తయారీ కంపెనీల నుంచి ఎరువులను సేకరించడంతోపాటుగా.. విదేశాల నుంచి పెద్దఎత్తున దిగుమతి చేసుకోవడం ద్వారా.. దేశంలో యూరియా కొరత తగ్గించేందుకు కేంద్రం చొరవతీసుకుందని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి . ఇది కాకుండా.. తెలంగాణలోని రామగుండంలోని %=ఖీజూ%లో వివిధ కారణాలతో ఆగిన ఎరువుల ఉత్పత్తిని కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించిందని చెప్పుకొచ్చారు. మొత్తం సామర్థ్యం రోజుకు.. 3,850 మెట్రిక్ టన్నులు కాగా.. అక్టోబర్ 2 (దసరా) నుంచి సామర్థ్యంలో 90శాతం ఉత్పత్తి అంటే.. 3,500 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి ప్రారంభమైందని తెలిపారు. ఇందులో 45శాతం తెలంగాణ రైతాంగం కోసం కేటాయించిందని స్పష్టం చేశారు కిషన్‌రెడ్డి. రామగుండం ఎరువుల కర్మాగారంలో సింథటిక్ గ్యాస్ లీకేజీ కారణంగా.. 2025 ఆగస్టు 14 నుంచి ఉత్పత్తి ఆగిపోయిందని చెప్పుకొచ్చారు. విదేశాల నుంచి నిపుణులు రంగంలోకి దిగిన తర్వాత హైడ్రోజన్ వాయువు లీకేజీని ఆపి.. పలు పరీక్షల అనంతరం.. దసరా రోజు నుంచి ఉత్పత్తి ప్రారంభమైందని తెలిపారు. అక్టోబరులో లక్ష మెట్రిక్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకోగా.. ఇందులో 45వేల మెట్రిక్ టన్నులు తెలంగాణకు కేటాయించారని స్పష్టం చేశారు. విషవాయువుల లీకేజీని అరికట్టడంలో పనిచేసిన ప్రతి కార్మికుడికీ తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఉత్పత్తి ప్రారంభం కావడంతో మళ్లీ తెలంగాణ రైతాంగానికి అవసరమైనంతమేర యూరియా అందుబాటులోకి రావడం సంతోషకరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# సంపాదకీయం

## బాలలకు కృత్రిమ మేధ అవసరమా

వచ్చే విద్యా సంవత్సరం (2026%-%27)లో పాఠశాల విద్యలో మూడవ తరగతి నుంచి కృత్రిమ మేధ (ఏఐ) పాఠ్యాంశాలను ప్రవేశపెట్టనున్నట్టు కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ప్రకటించింది. డిజిటల్ టెక్నాలజీల ఏకీకరణతో రూపొందే ఆర్థిక వ్యవస్థ అవసరాలకు అనుగుణంగా భావి శ్రామికశక్తిని తీర్చిదిద్దే లక్ష్యంతో పాఠశాల స్థాయి నుంచి ఏఐ పాఠ్య ప్రణాళికను అమలుపరచనున్నట్టు కేంద్రం వెల్లడించింది. ఈ నిర్ణయాన్ని అనుసరించి రాష్ట్రాల విద్యా మంత్రిత్వశాఖలు కూడా ఏఐ పాఠ్య ప్రణాళికలను రూపొందించేందుకు పూనుకున్నాయి. విద్యార్థులకు ఏఐ పరిజ్ఞానాన్ని బోధించేందుకు కేంద్ర ప్రభుత్వం జూలై 2025లో 'ను ప్రారంభించింది. దీని ద్వారా సీబీఎస్ఈ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్)కు అనుబంధంగా ఉన్న దాదాపు 18 వేల పాఠశాలల్లో ఆరవ తరగతి నుంచి ఏఐను ఒక 'నైపుణ్య విషయం'గా బోధిస్తున్నారు. 6, 7, 8 తరగతులకు మూడు విభిన్న '15 గంటల' బోధనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కృత్రిమ మేధపై బాలలకు అవగాహన కలిగించడం, దానిని ఆచరణాత్మకంగా అనువర్తింపచేయడం, ఏఐ వినియోగంలో ఉత్పన్నమయ్యే సామాజిక చిక్కులను పిల్లలు అర్థం చేసుకోవడమే ఈ కార్యక్రమాల లక్ష్యంగా ఉన్నది. ఇక 9, 10, 11, 12 తరగతులకు '150 గంటల' ఎలెక్టివ్ కోర్సుల (విద్యార్థులు తమ వ్యక్తిగత ఆసక్తులు, భావి వృత్తి జీవిత లక్ష్యాలు లేదా తమ ప్రధాన పాఠ్యాంశాలతో సంబంధం లేకుండా కొత్త విషయాలను అధ్యయనం చేయడం ఆధారంగా ఎంచుకునే ఐచ్ఛిక కోర్సులు)ను బోధిస్తున్నారు. చాలా కొద్ది విశ్వవిద్యాలయాలు ఈ ఏడాది సైన్స్, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఏఐ కోర్సులను తప్పనిసరి చేశాయి. సమస్త విద్యా విభాగాలకు ఏఐ బోధన తప్పనిసరికాదు. కనుక ఆలోచనాపరులు ఒక ప్రశ్న అడిగి తీరాలి: పాఠశాలల్లో ఏఐ బోధనకు ఇంత తొందర ఎందుకు? కృత్రిమ మేధ మన జీవితాలను పలు విధాలా ప్రభావితం చేయనున్నదనడంలో సందేహం లేదు. 'ప్రపంచ ఏఐ ప్రమాణాలను రూపొందించడంలోను, ఏఐ సాంకేతికతల అభివృద్ధి, అనువర్తనాలలోను ప్రధానపాత్ర వహించాలని భారత్ ఆకాంక్షిస్తోంది. దీనిపై ఎవరికీ రెండో అభిప్రాయం లేదు. అయితే ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఏఐ బోధన తప్పనిసరా? డిజిటల్ అంతరాలను తగ్గించేందుకు, గ్రామీణ ప్రాంతాలలబీ వనరులు తక్కువగా ఉన్న సామాజిక వర్గాల విద్యార్థులకు అవకాశాలను అందించేందుకు '%ూూ= ఇతోధికంగా తోడ్పడుతుందని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. డిజిటల్ సాధనాలను ఉపయోగించనివారు, అసలు వాటిని ఎలా ఉపయోగించాలో తెలియని విద్యార్థులు, ఉపాధ్యాయులే మన విద్యారంగంలో అత్యధికంగా ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో డిజిటల్ అంతరాలను తగ్గించడమనే లక్ష్యం నెరవేరుతుందా? ఒక సాదృశ్యంతో ఈ విషయాన్ని మరింత వివరంగా పరిశీలిద్దాం. గత మూడు దశాబ్దాలుగా మొబైల్ ఫోన్ మన జీవితాలను అనేక రీతుల్లో అమితంగా ప్రభావితం చేస్తోంది. మన వైయక్తిక జీవితాలనే కాకుండా సమాజాన్ని, ఆర్థిక వ్యవస్థను మౌలికంగా మార్చివేసింది. అంతమాత్రాన 'మొబైల్ ఫోన్ ఎలా పనిచేస్తుంది?' అనే అంశాన్ని బాలలకు మూడవ తరగతి నుంచే బోధించి తీరాలా? మొబైల్ ఫోన్‌ను ఉపయోగించాల్సిన తీరుతెన్నులను పాఠశాల బాలలకు బోధించాలి. అయితే ఎప్పుడు? ఆ సాంకేతికతను మెరుగ్గా అర్థం చేసుకుని, ఉపయోగించుకోగల సామర్థ్యాన్ని అలవరచుకున్నప్పుడు. భద్రంగా, బాధ్యతాయుతంగా ఉపయోగించడాన్ని బాలలకు పాఠశాలలు నేర్పాలి. అది సమకూర్చే విద్యా ప్రయోజనాలను బాలలు పొందగలిగేలా చూడాలి. 'పాఠశాలల్లో ఏఐ బోధన' అనే మాటను పలువురు పలు విధాలుగా ఉపయోగిస్తున్నారు. ఉద్దేశించిన అర్థాల వెనుక ఉన్న గణనీయమైన గందరగోళాన్ని ఆ మాట దాచిపెడుతోంది. 'ఏఐ అక్షరాస్యత' అని కొంత మంది అస్పష్టంగా నిర్వచిస్తుండగా మరికొంత మంది తరగతి గదుల్లో ఏఐ సాధనాలను మరింత ఎక్కువగా ఉపయోగించాలనే అర్థంలో ఆ మాటను వాడుతున్నారు. ఉపాధ్యాయుల బోధనా కౌశలాలు, ఇతర విధుల నిర్వహణా సామర్థ్యాలను పెంపొందించేందుకు ఏఐను ఉపయోగించుకోవాలనే అర్థంలో వాడుతున్నారు. వ్యక్తిగతీకరించిన అభ్యాసం ప్రతి విద్యార్థి ప్రత్యేక అవసరాలు, ఆసక్తులు, సామర్థ్యాలను తీర్చడానికి బోధనా పద్ధతులు, బోధనాంశాలను అనుకూలంగా చేసే విద్యా విధానం) గురించి ఏఐని అభివృద్ధిపరుస్తున్న నిపుణులు మాట్లాడుతున్నారు. ప్రభుత్వం కూడా విద్యార్థి వ్యక్తిగత విద్యా పురోగతి గురించి మాట్లాడుతోంది. ఈ అయోమయ పరిస్థితిలో సమగ్ర అవగాహనతో ఏఐ సాధనాలను ఉపయోగించడాన్ని బాలలకు ఏఐని బోధించడం నుంచి తప్పనిసరిగా వేరు చేయాలి. ప్రస్తుతం అమలుపరుస్తున్న ఏఐ పాఠ్య ప్రణాళికను నిశితంగా పరిశీలిద్దాం. ప్రాథమికోన్నత పాఠశాల ఏఐ పాఠ్య ప్రణాళిక మూడు ఏఐ సాంకేతిక విభాగాలను ప్రవేశపెట్టింది. అవి: కంప్యూటర్ విజన్, సహజ భాషా ప్రాసెసింగ్, స్టాటిస్టికల్ డేటా. ఏడవ తరగతి పాఠ్యపుస్తకం సుస్థిరాభివృద్ధికి పరిస్థితులను అనుకూలపరచడంలోను, సామాజిక అభివృద్ధి సాధనలోను ఏఐ వినూత్న పాత్ర గురించి ప్రముఖంగా ప్రస్తావించింది. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, సిస్టమ్స్ థింకింగ్ (సమస్యల పరిష్కారానికి సమగ్రమైన రీతిలో ఆలోచించడం), సిస్టమ్స్ మ్యాప్స్ (ఒక సంక్లిష్ట వ్యవస్థ భాగాలు ఎలా పరస్పరం అనుసంధానమై ఉన్నాయో వివరించే దృశ్య ప్రాతినిధ్యాలు) మొదలైన భావనలకు కూడా ప్రాధాన్యమిచ్చింది. 8వ తరగతి విద్యార్థులు 'ఏఐ ప్రాజెక్టులు', 'ఏఐ నైతికత, బాధ్యతాయుతమైన ఏఐ ఆచరణలు' గురించి నేర్చుకుంటారు. 9వ తరగతి పుస్తకం ఏఐకు అవసరమైన గణితం, జెనరేటివ్ ఏఐ గురించి చర్చించింది.

## అమాత్యా... ఇది తగునా?




ఇతర విషయాల మాటెలా ఉన్నా మహిళలకు సంబంధించి బాధ్యతాయుతంగా మాట్లాడటం, నాగరికంగా వ్యవహరించటం మన నేతలకు ఇప్పట్లో చేతకాదని మధ్యప్రదేశ్ మంత్రి కైలాశ్ విజయ్‌వర్గియా నిరూపించారు. ఆ రాష్ట్రంలోని ఇండోర్‌లో గురువారం ఆస్ట్రేలియా క్రీడాకారిణులిద్దరి పట్ల ఒక దుండగుడు అసభ్యంగా ప్రవర్తించిన ఉదంతంలో ఆయన స్పందన అందరికీ దిగ్భ్రాంతి కలిగించింది. అది అర్ధరాత్రో అపరాత్రో జరిగింది కాదు. పట్టపగలు 11 గంటలకు నడిరోడ్డుపై చోటుచేసుకుంది. తాము బస చేసిన హొటల్ నుంచి కేవలం కొన్ని మీటర్ల దూరంలోని కెఫేకు వెళ్తుండగా ద్విచక్రవాహనంపై వచ్చిన దుండగుడు వారిపై ఈ అఘాయిత్యానికి పూనుకున్నాడు. సమీపంలోని వ్యక్తి ఆ వాహనం నంబర్ గుర్తుపెట్టుకుని పోలీసులకు చెప్పటంతో వెనువెంటనే దుండగుణ్ణి అరెస్టు చేశారు. అకిల్ ఖాన్ అనే ఆ యువకుడిపై పాత కేసులు కూడా ఉన్నాయని తేలింది. పోలీసులు తక్షణం స్పందించి చర్య తీసుకున్న తీరు ఉన్నంతలో ప్రశంసించదగ్గదే. కానీ దాన్నంతటినీ మంత్రి వ్యాఖ్యలు నీరుగార్చాయి. మన దేశంలో క్రికెటర్లపై చచ్చేంత మోజు ఉంటుందట. అందువల్ల వారు బయట తిరిగేటపుడు సెక్యూరిటీని తోడు తీసుకుని వెళ్లాలట. ఈ ఘటన ఆ క్రీడాకారిణులకు ఒక గుణపాఠమట. క్రికెటర్లంటే ఉన్న మోజు వల్లే ఈ ఉదంతం జరిగిందని ఆయన ఎలా అనగలిగారో అనూహ్యం. మన పర్యాటక రంగం గతంతో పోలిస్తే ఎంతో విస్తరించింది. మన సాంస్కృతిక వారసత్వ వైభవం, వైవిధ్యభరితమైన ప్రకృతి పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటాయి. ఈ రంగం ద్వారా మన జీడీపీకి రూ. 20 లక్షల కోట్లు సమకూరుతున్నదనీ, ఏటా పర్యాటకం 25 శాతం చొప్పున వృద్ధి చెందుతున్నదనీ ఇటీవలే కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెఖవత్ ఆ రాష్ట్రంలో జరిగిన సదస్సులోనే ప్రకటించారు. పైగా ఈ రంగంలో 8.4 కోట్ల మందికి ఉపాధి లభిస్తోంది. నిజానికి పర్యాటకాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోలేక పోతున్నామని నిపుణులు ఏనాటి నుంచో చెబుతున్నారు. నిరుడు మన దేశాన్ని కోటిమంది విదేశీ పర్యాటకులు సందర్శించగా, థాయ్‌లాండ్‌కు మూడు న్నర కోట్లమంది వెళ్లారు. మన దేశాన్ని సందర్శించేవారికి అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా ప్రభుత్వాలు జాగ్రత్తల పేరిట ఇచ్చే సలహాలు చదివితే ఆగ్రహం కలిగిస్తాయి. మనల్ని చిన్నచూపు చూస్తున్నారన్న అభిప్రాయం ఏర్పడుతుంది. మహిళలకు భద్రత, రక్షణ ఉండేలా చర్యలు తీసుకోవటం ద్వారా అవి దురభిప్రాయాలేనని చూపవచ్చు. అది చేయకపోగా ఇష్టానుసారం మాట్లాడటం తగునా? ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ నేతృత్వంలో శాంతిభద్రతల విభాగం ఉంటుంది. రాష్ట్ర హొంమంత్రి ఇండోర్‌కు ఇన్‌ఛార్జి. స్థానికంగా ఉన్న హొల్కర్ స్టేడియంలో జరిగే అయిదు మ్యాచ్‌ల కోసం వేర్వేరు దేశాల టీమ్‌లు ఆ హొటల్‌లో బస చేశాయి. ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలో ప్రోటోకాల్స్ ఉంటాయి. వాటిపై అధికారుల స్థాయిలో చర్చించుకునే ఉంటారు. తీసుకున్న భద్రతా చర్యలేమిటో తెలియదుగానీ ఈ సిగ్గుచేటైన ఘటన చోటుచేసుకుంది. ఇందుకు క్షమాపణ చెప్పి, ఇవి పునరావృతం కానీయబోమని మంత్రి చెప్పివుంటే హుందాగా ఉండేది. బెనారస్ హిందూ యూనివర్సిటీ ప్రాంగణంలో విద్యార్థినిపై దుండగుడు అసభ్యంగా ప్రవర్తించినప్పుడు ఆందోళన చేస్తున్నవారితో 'అసలు సాయంత్రం ఆరు తర్వాత ఆడపిల్లలు బయటికెందు కొస్తారు?' అంటూ అప్పటి వీసీ త్రిపాఠీ చిందులు తొక్కారు. ఇలాంటి అనాగరిక, అనా రోగ్య అభిప్రాయాలు అన్ని వ్యవస్థల్లోనూ పాతుకుపోవటం వల్లే మహిళల పట్ల సమాజంలో చిన్నచూపు కొనసాగుతోంది. లైంగిక నేరాల విషయంలో మన ప్రభుత్వాలు ఉండాల్సినంత కఠినంగా ఉంటున్నాయా? మహిళలపై జరిగే ఇతర నేరాల సంగతలా ఉంచి అత్యాచారాల విషయంలో పడే శిక్షలే మూడు శాతం కన్నా తక్కువున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ఏళ్ల తరబడి సాగే విచారణలు మరింతమంది నేరగాళ్లు పుట్టుకురావటానికి దోహదపడుతున్నాయి. ఇది మన వ్యవస్థల ఉదాసీనతను తేటతెల్లం చేస్తోంది. కనీసం ఈ కేసులోనైనా సత్వర విచారణ జరిగి, శిక్ష పడేలా చేయగలిగితే విదేశీ పర్యాటకులకు భరోసా ఇచ్చినట్టవుతుంది.

## అక్షరాల మండువా!



రచయితలు ఫోన్ కోసం ఎదురు చూస్తుంటారు. కవులు రావలసిన ఆ ఈ%-%మెయిల్ వస్తే బాగుండని అనుకుంటారు. విమర్శకులు ఫలానా విషయంపై తప్పక తమ పాయింట్‌ను అక్కడ ప్రెజెంట్ చేయాలనుకుంటారు. ఒక కొత్త పుస్తకందారు తన పుస్తకాన్ని ఆ చోటనే ఆవిష్కరించుకోవడం సంతసమైన సంగతిగా తలుస్తాడు. అసలు నలుగురినీ కలవడం, పలకరించుకోవడం, పరామర్శించుకోవడం... మనమంతా ఒకటి... మన బృందమే మనకు తోడు అనే భావన కల్పించుకోవడం... దానిని వేడుక అనండీ... సమ్మేళనం అనండి... అందరూ కలిసి చేసే సంబరం అనండి... సాహితీ సంబరం... లిటరేచర్ ఫెస్టివల్. ఇవి ప్రతి భాషలో జరుగుతుంటాయి. సాహిత్యాభిమానులకు ఇవి స్వాతిచినుకులు. తెలుగువారి సాహిత్యానికి ఉన్నంత చరిత్ర సాహితీ ఉత్సవాలకు లేదు. అవి చాలా పరిమితమైనవి. వారికి తెలిసినవి పుస్తక ఆవిష్కరణలు. ఇన్విటేషన్ ప్రచురించడం, నలుగురిని ఆహ్వానించి వచ్చిన యాభై, అరవై మంది సమక్షాన పుస్తకం గురించి మాట్లాడుకుని, అదే పండుగగా తలవడం. ఇక శతజయంతి సభలు, కొందరు సాహితీవేత్తలు తమ సాహిత్యంపై ఏర్పాటు చేసుకునే ఒక రోజు సదస్సులు, తమ సాహిత్యంపై ప్రయత్నపూర్వకంగా జరిపే వారోత్సవాలు... ఇవన్నీ అందరూ పాల్గొనే అందరినీ నిమగ్నం చేసేవి కావు. అందువల్ల జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్, కేరళ లిటరేచర్ ఫెస్టివల్, హైదరాబాద్ లిటరేచర్ ఫెస్టివల్ తీరుతెన్నులు తెలిసినప్పుడు ఇక్కడ అలాంటివి ఎందుకు జరగవు... అని కవులు, రచయితలు అనుకోవడం పరిపాటి. అవి తాము పాల్గొనడానికే కాదు... అవి వదిలించగలిగే కొన్ని నిర్లిప్తతల కోసం, పెళ్లగించగలిగే మరికొన్ని జడత్వాల కోసం. కొన్నేళ్ల క్రితం తిరుపతిలో ఏటా సాగిన భాషా బ్రహ్మోత్సవాలు తెలుగు సాహిత్యావరణంలో పెద్ద సందడి, కదలిక సృష్టించగలిగాయి. అదే తిరుపతిలో, ఆపై హైదరాబాద్‌లో జరిగిన 'ప్రపంచ తెలుగు మహాసభలు' దేశ విదేశ సాహితీకారులను తరలి వచ్చేలా చేసి ఇది మన జాతి, మన భాష, మన సృజన అని మురిసిపోయేలా చేయగలిగాయి. కాని ఎందుచేతనో ఆ తర్వాత ప్రభుత్వాల నిష్ఠ సన్నగిల్లింది. వాటిని పురిగొలిపే బయటి సంస్థలు, వ్యక్తులు కూడా ఊరికే ఉండిపోయారు. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల వారికి సాహితీ ఉత్సవాలంటే బుక్‌ఫెయిర్సే శరణమయ్యాయి. హైదరాబాద్, విజయవాడ బుక్‌ఫెయిర్స్... వీటినే లిటరేచర్ ఫెస్టివల్‌గా భావించి అదే చారనుకో, అదే మజ్జిగనుకో అనే చందంగా అక్కడే ఆవిష్కరణలు, సమ్మేళనాలు జరుపుకొని సరిపుచ్చుకుంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా లిటరేచర్ ఫెస్టివల్స్ జరుపుకోవడం ఆ యా దేశాల జాతి సంస్కారంలో భాగం. నాగరికత వికాసాన్ని వ్యక్తపరిచగలిగే సభ్యత. మన దేశంలో కొన్ని రాష్ట్రాలలో ఈ ఫెస్టివల్స్ జరుగుతున్నాయి. ముఖ్య నగరాల పేరుతో కూడా అదనంగా ఈ ఉత్సవాలు సాగుతున్నాయి. ఇవి ఎందుకు? సాహిత్యమే సంస్కారం కనుక. పుస్తకమే దిక్సూచి కనుక. కావ్యమే దీపం, అక్షరమే ఆలోచన కనుక. సాహిత్యం మనిషి ఇలా ఎందుకు ఉన్నాడో, ఇలా ఎందుకు ఉండకూడదో చెప్పగలిగే సృజనాత్మక రూల్‌బుక్. ఈ రూల్‌బుక్‌ను తరచి చూసుకోవడం కోసం, అప్‌డేట్ చేసుకోవడం కోసం, లిటరేచర్ ఫెస్టివల్స్ అవసరం. మూడు నుంచి ఐదురోజుల ఈ ఫెస్టివల్స్‌లో ఆ భాషలోని కథ, కవిత, నాటకం, సినిమా, విమర్శ, బాలసాహిత్యం, కళా ప్రదర్శనలు... ఎంత బాగుంటుంది. కాని తెలుగునాట ఆధ్యాత్మిక ఉత్సవాలు అందుకున్నంత ఊపును ఈ సాహితీ ఉత్సవాలు అందుకోవడం లేదు. ప్రభుత్వాలు పూనుకోకపోవడం ఒక కారణమైతే, ప్రయివేటు వ్యక్తులు చేయాలనుకున్నా స్పాన్సర్స్ పైసా రాల్చకపోవడం మరో కారణం. ఈ నేపథ్యంలో ఒకే సందర్భంలో విజయవాడలో అమరావతి లిటరేచర్ ఫెస్టివల్, హైదరాబాద్‌లో ఛాయా లిటరేచర్ ఫెస్టివల్ జరగడం ఆహ్వానించదగ్గ విషయం. హైదరాబాద్‌లో అంబేద్కర్ యూనివర్సిటీ చేయూతతో జరిగిన 'ఛాయా లిటరేచర్ ఫెస్టివల్' ఒక పెద్ద ఆసక్తిని ఏర్పరచడమే గాక దానికి హాజరైన సాహితీప్రియుల సంఖ్యను చూసి ఇలాంటివి మనం కూడా చేయవచ్చే అన్న ఉత్సాహాన్ని మరెందరికో కలిగించగలిగింది. ఇది పెద్దవిషయం. నవంబర్ నుంచి మొదలుపెట్టి ఫిబ్రవరి వరకు లిటరేచర్ ఫెస్టివల్స్‌కు దేశంలో సీజన్. తెలుగువారికి ఎన్ని ముఖ్య నగరాలు... హైదరాబాద్, వరంగల్, విశాఖ, తిరుపతి, రాజమండ్రి... వీటిలో కనీసం రెండు రోజుల లిటరేచర్ ఫెస్టివల్స్ జరపడం స్థానిక ప్రజా ప్రతినిధులు, వదాన్యులు, సాహితీ సంస్థలు పూనుకుంటే పెద్ద కష్టమేమీ కాదు. వాటిని చేయవచ్చునీ, చేస్తే ప్రజలు మెచ్చుతారనీ తెలియడం ముఖ్యం.

## నేటి విద్యార్థులలో విలువలు లేవా?




రోజు రోజుకు విద్యార్థులలో ప్రవర్తన, వేషధారణ వింతగా కనిపిస్తోంది. వారిలో నైతిక విలువలు, క్రమశిక్షణ లేకపోవడం వల్లనే గురువులతో, పెద్దవారితో, అటు తల్లిదండ్రులతో ఎలా మాట్లాడాలో, ఎలా నడుచుకోవాలో, చిన్న వారితో ఎలా ప్రేమగా మెలగాలో తెలుస్తలేదు. సమాజంలో సర్దుబాటు కావడంలో అనేక ఇబ్బందులు పడుతున్నారు. అయితే విద్యా ర్థులలో విలువలు పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర మాత్రమే సరిపోదు. పేరెంట్స్, గ్రాండ్ పేరెంట్స్ పాత్ర కూడా చాలా కీలకమే.

### ఉద్యోగ కల్పనకు చిన్న పరిశ్రమలే దిక్కు!

### విలువల సాధనలో ఉపాధ్యాయుల పాత్ర

తలరాతను సైతం మార్చే శక్తి తరగతి గదిలోని ఉపాధ్యాయులకు ఉందనడంలో ఎటువంటి సందేహం లేదు. కానీ నేటి కాలంలో చాలా వరకు పాఠశాలలు ర్యాంకులు తెప్పించు కోవడం కోసం పని చేయించుకోవడం, పని ఒత్తిడి, తక్కువ సమయంలో ఎక్కువ సిలబస్ పూర్తి చేయమనడంతో ఉపాధ్యాయులు పాఠ్యంశాలను మాత్రమే బోధిస్తున్నారు. పాఠ్యంశాలతో కలిపి విలువలను బోధిస్తలేరు. అనేక విద్యా కమిటీలు అంతర్గతంగా విలువలు బోధించాలని చెప్పిన అది తరగతి గదిలో సరిగా అమలు కావడం లేదు. ఇలానే కొనసాగితే విలువలకు ప్రత్యేకమైన పీరియడ్లు కేటాయించక తప్పదు. అందుకే ఇకనైనా ఉపాధ్యాయులు తరగతి గదిలోని 45 నిమిషాల సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పాఠంతో అనుసంధానంగా విలువలను కూడా బోధించాలి.

### డబ్బు ప్రజలది.. లాభం కార్పొరేషన్లది.. ఆర్థిక అసమానతలకు కారణం ఇదే!

### తల్లిదండ్రుల పాత్ర..

ఉరుకు పరుగుల జీవితంలో తల్లి దండ్రులు కాలంతోనే పరిగెడుతున్నారు. పిల్లలకు సకల సౌకర్యాలు కల్పించాలని, విలువైన విద్యను అందించాలని ఆరాటపడుతున్నారు. కానీ విలువలు పెంపొందించడంలో విఫలం అవుతున్నారు. దీనికి కారణం వారు చేసే పనిలో ఒత్తిడి, అధిక భారం, అనేక సమస్యలు చుట్టూ తిరగడం. అయినా ఇవ్వన్ని కాసేపు మర్చిపోయి వారికి దొరికిన కాస్త సమయంలో పిల్లల్ని చేరదీసి వాళ్లతో ప్రేమగా మాట్లాడాలి. సమాజంలో మంచి చెడుల గురించి అర్థమయ్యేలా వివరించాలి. సమయం దొరికినప్పుడల్లా రీల్స్, పనికి రాని వీడియోలు చూసే బదులు వాళ్లకు నీతి కథలు చెప్పాలి. తల్లిదండ్రుల పర్యవేక్షణలో పిల్లలు ఉండాలి. దీనివల్ల పిల్లల్లో క్రమశిక్షణను, విలువలను పెంపొందించవచ్చు.

### అన్నదాతకు భరోసా.. కృషి విజ్ఞాన కేంద్రాలు

### గ్రాండ్ పేరెంట్స్ పాత్ర

పేరెంట్స్, గ్రాండ్ పేరెంట్స్ అనగానే చాలా మంది అనుకునేది వాళ్లు మనకు ఏ ఆస్తులు అందించారు.. ఏ ఆస్తులు అందించలేదని ఆలోచిస్తారు. కానీ ఆస్తుల కన్నా విలువైన విలువలను అందిస్తున్నారన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు. నాటి పిల్లల్లో విలువలుండి, నేటి పిల్లల్లో విలువలు లేకపోవడానికి కారణాలు లోతుగా మనం అధ్యయనం చేసినట్లయితే ఆనాటి కుటుంబాలు ఉమ్మడి కుటుంబాలు.. ఈ కుటుంబాల్లో పిల్లలు తల్లిదండ్రుల కన్నా తాతయ్య, నానమ్మ దగ్గర ఎక్కువ సమయాన్ని గడిపేవారు. దానివల్ల పిల్లలకు సంస్కృతి సాంప్రదాయాలను అందించడమే కాకుండా వారు పిల్లలతో ఓపికగా, ప్రేమగా ఉండి అనేక నీతికథలు చెబుతూ వాళ్లను సరైన దారిలో నడిచే విధంగా చూసేవారు. కానీ నేడు చాలామంది చిన్న కుటుంబాలుగానే జీవిస్తున్నారు. అత్తా కోడళ్ల గొడవలు, ఆస్తుల విషయంలో మనస్పర్థలు, ఇంకా ఉద్యోగాల కోసం పట్టణాలకు వెళ్లిపోవడంతో గ్రాండ్ పేరెంట్స్ నుండి మన పిల్లలు విడిపోతున్నారు. గ్రాండ్ పేరెంట్స్ నుండి పిల్లలే దూరం అవుతున్నారని మనం అనుకుంటున్నాం.. కానీ విలువలకు కూడా దూరం అవుతున్నారు అని మనం ఆలోచించలేక పోతున్నాం. అందువల్ల మన పిల్లలని మన తల్లి దండ్రుల దగ్గర ఉండే విధంగా చూడాలి. దానితో పెద్దలని గౌరవించడంతో పాటు, పిల్లలలో విలువలు పెంపొందుతాయి.

## చంపావతి నదిని పరిశీలించి
## నది ప్రవహిక గ్రామాల వారికి హెచ్చరిక




మెంటాడ:(**అక్షర విజేత**) : మొంథా తుఫాను కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చంపావతి నది ఉదృతంగా ప్రవహించవచ్చని స్పెషల్ ఆఫీసర్ ప్రమీల గాంధీ, ఎస్సై శ్రీరాములు, తహసిల్దార్ అరుణ్ కుమారి ఆధ్వర్యంలో ప్రవహిస్తున్న చంపావతి నదిని ఆయా పరిసరాలను నదీ ప్రవాహిక గ్రామాలను పరిశీలిస్తున్నారు. నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న గ్రామ గ్రామానికి వెళ్లి ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేస్తున్నారు మొంతా తుఫాన్ ఇంకా ఉధృతం కావచ్చని పిల్లలు వృద్దులను బయటకు వెళ్ళనీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కావలసిన నిత్యవసర సరుకులు ఒక్కసారి తీసుకొని అత్యవసరమైతే జాగ్రత్తలు తీసుకొని బయటికి వెళ్లాలని పాడుబడిన భవనాల కింద వృక్షాల కింద ఉండరాదని ఎటువంటి ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి అధికారులకు తెలియజేయాలని అన్నారు.

## ప్రమాదపు అంచులపై రిజర్వాయర్ సందర్శకులు



గోపాలపట్నం:(**అక్షర విజేత**) : మేఘాద్రి రిజర్వాయర్ పూర్తిగా నిండిపోవటంతొ నాలుగు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసారు,6,600 క్యూసెక్కుల కెపాసిటీ గల రిజర్వాయర్ పూర్తిగా వర్షపు నీటితొ నిండిపోవటంతొ ముందు జాగ్రత్త చర్యలు లొ భాగంగా నాలుగు గేట్లను ఎత్తి వేసారు, సందెట్లొ సడేమియా అన్నట్లుగా రిజర్వాయర్ గేట్లు ఎత్తిన నేపేద్యం లొ సందర్శకులు తాకిడి ఎక్కువయింది,ప్రమాదపు అంచులపై నిలబడి ప్రవాహాన్ని చూస్తున్నారు సందర్శకులు,అదిక సంఖ్యలో చుట్టుపక్కల ప్రజలు ఈ ప్రవాహాన్ని చూడటానికి తండోప తండాలుగా తరలి వస్తున్నారు,అంతెకాకుండ దగ్గరలొ గల తాగునీటి పైపు ఉన్న బ్రిడ్జి పైకి ఎక్కి ప్రవాహాన్ని చూసె ప్రయత్నం చేస్తున్నారు,మూడు నాలుగు అడుగులు వెడల్పు లొ రాక పోకలు సాగించడానికి ఏర్పాటు చేసిన వంతెన పై నుండి సందర్శకులు ఎగబడి క్రిందనే ప్రవహిస్తున్న ప్రవాహాన్ని చూస్తున్నారు, పొరపాటున కాలుజారి క్రింద పడితె ప్రవాహం లొ కొట్టుకు పోయె పరిస్థితి,ఇటువంటి పరిస్థితుల్లో సందర్శకులను నియంత్రించె విధంగా అక్కడ అధికారులు గాని పోలీస్ యంత్రాంగం గాని కనబడలేదు, జరగరాని ప్రమాదం జరిగితె ఎవరు బాధ్యులు అని పలువురు ప్రశ్నిస్తున్నారు,ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పోలీస్ వారు డామ్ కు దరిదాపులకు సందర్శకులు రాకుండా కట్టడి చేస్తె బాగుంటుంది అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## జివిఎంసి 89 వార్డు కొత్త పాలెం
## లొతట్టు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు



(**అక్షర విజేత**) : ముంచుకొస్తున్న ముంథా తుపాను తీవ్రతను ధృష్టి లొ పెట్టుకుని గ్రేటర్ విశాఖ 89వ వార్డు కొత్త పాలెం నుండి నరవ వెల్లె రహదారి సూర్యనగర్ పరిసర ప్రాంతాల్లో తుపాను కారణంగా గతంలొ జరిగిన ప్రమాదకర పరిస్తితులు పునరావృతం కాకుండా వార్డు కార్పోరేటర్ దాడి వెంకట రమేష్, వార్డు టిడిపి అధ్యక్షుడు కొత్తపాలెం పిఎసిఎస్ చైర్మన్ బొద్దేటి విజయ్ కుమార్ జివిఎంసి సిబ్బంది తొ కలసి తుపాను కారణంగా ఈ ప్రాంతం ఎటువంటి ముంపునకు గురికాకుండా జేసిబి సహాయం తొ చర్యలు చేపట్టారు,చర్యలలొ భాగంగా ముంపు ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాల లొ వరద నీరు నిలిచిపోకుండా ఎప్పటికప్పుడు తరలి పోయెలా చర్యలు చేపట్టారు.

## మోంథా తుఫాన్‌పై అప్రమత్త చర్యలు
### అధికారులతో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి(**అక్షర విజేత**) : బంగాళాఖాతంలో ఏర్పడిన మోంథా తుఫాన్ నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు ఎటువంటి నష్టం జరగకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సూచించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి (%ూ.ా%), ఆర్డిఓ, అలాగే ఏడు మండలాల ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. తుఫాన్ ప్రభావం పడే ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు, రక్షణ ఏర్పాట్లు, పునరావాస సన్నాహాలు వంటి అంశాలపై ఎమ్మెల్యే సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ యంత్రాంగం ఇచ్చే సూచనలను పాటించాలని ఎమ్మెల్యే బాలరాజు సూచించారు. అవసరమైతే తక్షణ సహాయ చర్యలు చేపట్టేందుకు అన్ని విభాగాలు సిద్ధంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. అదేవిధంగా బర్రింకలపాడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తుఫాన్‌కు సంబంధించిన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడింది. ప్రజలు ఏవైనా అత్యవసర పరిస్థితుల కోసం టోల్ ఫ్రీ నంబర్ 9110362916 కు సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న పోలీసు బృందం




జీలుగుమిల్లి (**అక్షర విజేత**) : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం లో తుఫాన్ ప్రభావం తో కొన్ని గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జీలుగుమిల్లి మండలం లో ఉధృతంగా ప్రవహించే వాగులను పరిశీలించిన పోలవరం డిఎస్పీ ఎం. వెంకటేశ్వరావు సీఐ, ఎస్ ఐ లు వాగులు ప్రవహించే సమయం లో ప్రజలెవ్వరు కాజ్వేలు, కల్వర్టు లు దాటొద్దని హెచ్చరికలు జారీ... పలు ప్రాంతాల్లో పోలీస్ పికెట్ లు ఏర్పాటు చేయాలని సిబ్బంది కి ఆదేశాలు...

## తాండవ నది పరివాహక ప్రభావిత ప్రాంతలను పరిశీలించి, ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు, కూటమి నాయకులు.



కోటనందూరు(**అక్షర విజేత**) : తాండవ నది పరివాహక ప్రభావిత ప్రాంతలను పరిశీలించి,ప్రజలను అధికారులు, కూటమి నాయకులు అప్రమత్తం చేశారు. ఎమ్మెల్యే యనమల దివ్య కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఆదేశాల మేరకు తాండవ జలాశయం నుండి 2472 క్యూసెక్కులు నీరు కిందికి విడుదల చేయడం వలన కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం,కోటనందూరు మండలం లో తాండవ నది నీ ఆనుకుని ఉన్న గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. మొంథా తుఫాన్ ఉధృతం అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు వర్షాలు కురిసి మరింత వరదలు పొంగే అవకాశం ఉందని దీన్ని దృష్టిలో పెట్టుకొని గర్భిణీ స్త్రీలను, వృద్ధులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. ఈ సందర్భంగా అధికారులు నాయకులు మాట్లాడుతూ మండలంలో తాండవ నది పరివాహ ప్రాంతము, వెదుళ్ల గెడ్డ కే కొట్టం గ్రామంలో ఉన్న కండి వలన ప్రజలకు నష్టం కలిగే అవకాశం ఉన్నందున ప్రజలందరూ ఈ రెండు రోజులు జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని తెలియజేశారు. అనంతరం వెదుళ్ల గడ్డ, కండి, కే ఓ అగ్రహారం,కోటనందూరు తాండవ నది ఉధృతులను పరిశీలించారు. ఈ పర్యవేక్షణలో తాసిల్దార్ పివివి సత్యనారాయణ, ఎంపీడీవో పి వెంకటనారాయణ, ఎస్ఐ టి రామకృష్ణ, ఆర్ఐ గీత, వీఆర్వోలు, కూటమి నాయకులు దంతులూరి చిరంజీవి రాజు, వెలగా వెంకట కృష్ణారావు, బోడపాటి సత్యనారాయణ, ఎల్ ఎస్ ఎన్ మూర్తి, చందక శ్రీను, పంపనబోయిన దొంగబాబు, కొరుప్రోలు రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ ప్రభావం ఉండటం వలన జిల్లా పోలీసు అధికారులను అప్రమత్తం చేసి పలు సూచనలు చేసిన పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపిఎస్ .




పల్నాడు జిల్లా (**అక్షర విజేత**) : పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మొంథా తుఫాన్ ప్రభావం వలన నరసరావుపేట రూరల్ పి.ఎస్ పరిధి సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూలు వద్ద రోడ్డు మీద పడిపోయిన చెట్టును క్షణాలలో తొలగించిన నరసరావుపేట రూరల్ పోలీసులు. ఈ రోజు మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద చెట్టు మొంథా తుఫాన్ ప్రభావం వలన రోడ్డుకు అడ్డంగా పడిపోవడం జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే నరసరావుపేట రూరల్ ఎస్సై సిహెచ్. కిషోర్ తమ సిబ్బందితో అక్కడకు చేరుకుని జెసిబి సహాయంతో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చెట్టును రోడ్డు మీద నుంచి తొలగించడం జరిగింది. వాహన రాకపోకలకు వాహన రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ ను క్లియర్ చేసినారు. మొంథా తుఫాన్ ముగిసే వరకు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఐపీఎస్ మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ బి.కృష్ణారావు ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు తక్షణ స్పందన మరియు సహాయక చర్యలు కోసం జిల్లా యంత్రాంగంతో కలసి జిల్లా పోలీస్ శాఖ పూర్తిస్థాయి సంసిద్ధంగా ఉందన్నారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలు,కంట్రోల్ రూమ్ 24%ఇ%7 విధానంలో పనిచేసేలా ఏర్పాట్లు చేశామన్నారు జిల్లా వ్యాప్తంగా పోలీసులు అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు చేపట్టాలని ఈ క్రింది ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఉన్న ప్రధాన చెరువులు, వాగులు, వంతెనలు వద్ద ఆయా పోలీసులు పహారా ఏర్పాటు చేసుకుని గస్తీ కొనసాగించాలి. లోతట్టు ప్రాంతాలు మరియు కృష్ణ పరివాహక ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలి. అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు వెళ్లేలా సూచించాలి వరదలు, రహదారుల పరిస్థితి, ప్రజలు చిక్కుకుపోయిన ప్రాంతాల పై నిఘా కోసం డ్రోన్ సేవలు సిద్ధంగా ఉంచుకోవాలి రెవెన్యూ, ఆర్ మరియు బి, పంచాయతీ రాజ్, నీటిపారుదల, విద్యుత్ తదితర శాఖలతో సమన్వయం కొనసాగించాలి. పిడుగుపాట్లు సంభవించే అవకాశం ఉన్నందున చెట్ల కింద నిలబడరాదు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు పోలీస్, రెవెన్యూ శాఖ సూచనలను పాటించి అవసరమైతే జిల్లా యంత్రాంగం సూచనల మేరకు సురక్షిత కేంద్రాలకు వెళ్లాలి. ఈదురు గాలులు, వర్షాల కారణంగా చెట్లు లేదా విద్యుత్ స్తంభాలు కూలినప్పుడు సంబంధిత శాఖలతో సమన్వయంతో వెంటనే తొలగించాలి. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలి. శిథిలాలను తొలగించేందుకు జెసిబి లు, ప్రొక్లెయిన్లు... రెయిన్ కోట్లు, తాళ్లు,గొడ్డళ్లు అత్యవసర లైట్లు, బ్యాకప్ పవర్ వనరులు సిద్ధంగా ఉంచాలి. ప్రమాదకర ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా పహారాలను బలోపేతం చేయాలి. రహదారులపై చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిన చో వెంటనే తొలగించాలి. వర్షపు నీరు చేరే కాలనీల లోని ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించే చర్యలు సిద్ధంగా ఉంచాలి. వర్షాల సమయంలో ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు వెంటనే డయల్ 100/ 112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## జెర్రిపోతులపాలెం నుండి మేఘాద్రి గెడ్డ కు వెళ్లె రహదారి మూసివేత



పెందుర్తి::(**అక్షర విజేత**) : ముంథా తుపాను కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా పెందుర్తి పోలీస్ ఇన్స్పెక్టర్ కే.వి.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పలు జాగ్రత్తలు తీసుకున్నారు,దీనిలొ భాగంగా మేఘాద్రి గెడ్డ గేట్లు ఎత్తిన కారణంగా ఆ ధృష్యాలను చూసేందుకు వచ్చిన సందర్శకులు ప్రమాదాలకు గురికాకుండా ఉండాలనె ఉద్దేశంతో జెర్రిపోతులపాలెం నుండి మేఘాద్రి గెడ్డ డామ్ కు పోయే మార్గాన్ని తాత్కాలికంగా మూసివేసి పోలీస్ పహరాను ఏర్పాటు చేసారు,అలాగె తుపాను తీవ్రత పెరిగె అవకాశం ఉంది కాబట్టి లొతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఎంతొ అవసరమైతెనె గాని బయటకు రావద్దని ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ ప్రజలకు సూచించారు.

## కొత్తపాలెం నుండి నరవ వెల్లె రహదారి తాత్కాలికంగా మూసివేత



గోపాలపట్నం:(**అక్షర విజేత**) : ముంథా తుపాను తీవ్రతను ధృష్టి లొ పెట్టుకుని కొత్తపాలెం మీదుగా నరవ వెల్లె రహదారి ని ఇటు గోపాలపట్నం పోలీసులు,అటు పెందుర్తి పోలీసులు సంయుక్తంగా కలిసి మూసివేసి ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా జ్రాగర్తలు తీసుకున్నారు,తుపాను ప్రభావం వల్ల మేఘాద్రి గెడ్డ డాం నీటితొ నిండిపోయిన నేపెద్యంలొ డాం గేట్లు ఎత్తివేయడంతొ అటు నరవనుండి కొత్తపాలెం వరకూ ఉన్న ముంపుకు గురయ్యే ప్రాంతాలు వైపు రాకపోకలు ను తాత్కాలికంగా కట్టడి చేస్తూ రహదారిని పోలీసులు మూసివేసారు.

## జిల్లాలో రేపు కూడా పాఠశాలలు,కాలేజీలకు సెలవు



పల్నాడు జిల్లా (**అక్షర విజేత**) : పల్నాడు జిల్లా 29వ తేదీ అనగా రేపు బుధవారం జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు,అంగన్‌వాడీ పాఠశాలలు,కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ప్రకటన ద్వారా తెలిపారు.మొంథా తుఫాన్ కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు గురుకుల పాఠశాలలు,కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి రేపు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ఎడ్లపాడు గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి పర్యటన..



ఎడ్లపాడు (**అక్షర విజేత**) : ఎడ్లపాడుమండలం, ఎడ్లపాడు గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావు మంగళవారం పర్యటించారు.ఈ సందర్భంగా స్థానిక రైతులతో సమావేశమై, మొంథా తుఫాన్ ప్రభావం,వర్షాల పరిస్థితులు,రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు,వారు తీసుకుంటున్న జాగ్రత్తలపై వివరాలు సేకరించారు.మొంథా తుఫాన్ ప్రభావిత మండలాల్లో, గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పల్నాడు జిల్లాలో సాగు చేస్తున్న పత్తి మరియు ఇతర వాణిజ్య పంటలకు నీరు మునిగే పరిస్థితులు తలెత్తాయని ఆయన పేర్కొన్నారు.పొలాల్లో నీరు ఎక్కువగా నిల్వ ఉండకుండా తక్షణమే తొలగించాలని, పంట ఎదుగుదలకు ఉపయోగపడే బూస్టర్ ఎరువులు వేయాలని రైతులకు సూచించారు.అలాగే తెగుళ్లు, పురుగుల నివారణ చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.జగ్గారావు మాట్లాడుతూ ప్రతి మండల వ్యవసాయ అధికారి,సహాయకులు తమ హెడ్‌క్వార్టర్‌లలో రైతులకు అందుబాటులో ఉండాలని,మొంథా తుఫాన్ ఔట్రీచ్ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు.మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ మాట్లాడుతూ పంట నష్టాలు సంభవించిన వెంటనే రైతులు సంబంధిత వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ జీవన్, వ్యవసాయ సహాయకులు అనుపమ,బిలాల్, గ్రామ పెద్దలు, నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## తుఫాను నేపథ్యంలో ప్రధాన డ్రైన్లలో పూడికలు తొలగింపు...
### జోరు వానలో పనులు పరిశీలించిన శానిటరీ ఇనస్పెక్టర్ సిహెచ్ రమణారావు



చిలకలూరిపేట(**అక్షర విజేత**) : చిలకలూరిపేట మొంథా తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు ఆదేశాల మేరకు,మంగళవారం నాడు శానిటరీ ఇనస్పెక్టర్ సిహెచ్ రమణారావు జోరువానలో సైతం వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు గడియారస్థభం సెంటర్, కే బి.రోడ్డు లో ఉన్న ప్రధాన డ్రైన్లను జెసిబి తో పూడికలు తొలగింపుల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలను పరిశీలించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ షేక్ రఫానీ సూచనల మేరకు కోమల విలాస సెంటర్. మెయిన్ రోడ్డు. శారద హైస్కూల్ రోడ్డు తదితర ప్రాంతాల్లో మురుగు కాల్వలను పరిశీలించి వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## రచ్చబండ కార్యక్రమం౦ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



తాతపూడి (**అక్షర విజేత**) : చిలకలూరిపేట నియోజకవర్గం లో మాజీ మంత్రి విడదల రజిని పిలుపు మేరకు తాతపూడి గ్రామంలో "రచ్చబండ" కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు . గ్రామ ప్రజలు పాల్గొని ప్రభుత్వ మెడికల్ కళాశాల ల ప్రైవేటైజేషన్ కు వ్యతిరేకం గా సంతకాలు చేశారు.ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట మండల అధ్యక్షులు దేవినేని శంకర్ రావు , నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మైలా రాజేష్, మండల మాజీ అధ్యక్షులు వేములయ్య , మండల ఉపాధ్యక్షులు హరికృష్ణ , మండల యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ , గ్రామ నాయకులు శానం సురేష్ బాబు , శానం రాంబాబు , గుర్రాల కాంతారావు, శానం మోషే ,గుడిపూడి రోశయ్య ,తదితరులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిండు కుండలా మేఘాద్రి గెడ్డ డాం నాలుగు గేట్లు ఎత్తి నీటిని విడుదల



పెందుర్తి::(**అక్షర విజేత**) : ముంథా తుపాను ప్రభావంతో మేఘాద్రి గెడ్డ డాం నిండుకుండలా మారింది,ఈ నేపథ్యంలో సుమారు ఎనిమిది వేల క్యూసెక్కుల నీటిని నాలుగు గేట్లను ఎత్తడం ద్వారా సముద్రంలోకి విడుదల చేసారు,ఈ సందర్భంగా చుట్టుప్రక్కల లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జివిఎంసి అధికారులు, పోలీస్ అధికారులు ప్రజలకు సూచించారు,అలాగె లోతట్టు ప్రాతాలు అయినటువంటి కొత్త పాలెం,భగత్ సింగ్ నగర్ ప్రాంతాలను పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు సందర్శించి ప్రజలకు పలు సూచనలు చేసారు.

## తాండవ నది పరివాహక ప్రాంతాల ప్రజలకు హెచ్చరిక......
### తాండవ జలాశయం డీఈ అనురాధ.





కోటనందూరు (**అక్షర విజేత**) : మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో తాండవ జలాశయం నుండి దిగువకు నీటిని విడుదల చేసినట్టు డి ఈ అనురాధ తెలియజేశారు. ఈ రోజు అనగా 28.10.2025 మంగళవారం ప్రస్తుత తాండవ జలాశయం ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 380 అడుగులు గాను ప్రస్తుతం 377.70 అడుగులు ఉన్నదనీ ఇన్ ఫ్లో 1200 క్యూసెక్కుల ఉందని. వాతావరణాన్ని అనుసరించి మొంథా తుఫాన్ సమీపీస్తున్న నేపథ్యంలో ముందుస్తు జాగ్రత్తగా జిల్లా అధికారులు ఆదేశాలు మేరకు స్పిల్ వే ద్వారా అవుట్ ఫ్లో 2472 క్యూసెక్కుల నీరు నదిలోనికి విడిచిపెట్టడం జరుగుతుందని తెలియజేచారు. మరింత నీటిమట్టం పెరుగుతున్న కొలది మిగిలిన గేట్లు ద్వారా దిగువనకు మరింత నీరు విడిచిపెట్టడం జరుగుతుందని తెలియుజేస్తూ నది పరివాహక ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాండవ జలాశయం చైర్మన్ కరక సత్యనారాయణ, వైస్ చైర్మన్ మేడపురెడ్డి జోగు బాబు , ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట పట్టణంలోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మునిసిపల్ చైర్మన్




చిలకలూరిపేట (**అక్షర విజేత**) : చిలకలూరిపేట పట్టణంలోని మాజీ మంత్రివర్యులు మన శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పట్టణంలో తుఫాన్ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫ్ఫాని పట్టణం ఆయా వార్డులను పర్యటిస్తున్నారు.దానిలో భాగంగా రూతుడైక్ మెన్ కాలనీ, ఓగేరు వాగు పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలను అప్రమత్తం చేశారు. నరసరావుపేట రోడ్డు పక్కన ఉన్నటువంటి పలువురు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. 15 అవార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు మున్సిపల్ చైర్మన్ సహకారంతో పలువురు ప్రజలకు భోజనాలు ఏర్పాటు చేశారు.ఏదైనా ఇబ్బంద్దులు ఉన్న యడల పురపాలక సంఘ కంట్రోల్ రూమ్ నెంబర్ కి 08647-253994కి గాని మునిసిపల్ కమీషనర్ కి గాని చైర్మన్ కి చేయవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

## రైతులు నష్టపోకుండా ముందస్తు చర్యలు
### ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



తాడేపల్లిగూడెం(**అక్షర విజేత**) : పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: మొంథా తుఫాన్ తో రైతన్నలు నష్టపోకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఇప్పటికే దీనికి సంబంధించి ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని ప్రభుత్వ విప్ ,తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో తన కార్యాలయంలో ప్రజలను ఉద్దేశించి మీడియాతో మాట్లాడారు. మొంథా తుఫాను నేపథ్యంలో రెవెన్యూ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని అత్యవసర పరిస్థితి ఏర్పడితే కంట్రోల్ రూమ్ సిబ్బందిని సంప్రదించాలన్నారు. ప్రజలందరూ సురక్షితమైన ప్రాంతాలలో ఉండాలని, విపత్తులను ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. నియోజక వర్గంలోని అధికారులు అందరూ ఆయా శాఖల తరఫున అప్రమత్తమై గ్రామస్థాయిలోనూ, వార్డు స్థాయిలోనూ విధులలో నిమగ్నమై యున్నారన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో విపత్తు నివారణ కొరకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతాంగం సుమారు 138 టన్నులు అంటే 14 నుండి 15 లారీల ధాన్యం మిల్లులకు తరలించి వారికి నష్టం లేకుండా చేయుట జరిగిందని తెలిపారు. ప్రసవమునకు దగ్గరగా ఉన్న 13 మంది గర్భిణీ స్త్రీలను సురక్షితంగా ప్రభుత్వ ఆసుపత్రులలో చేర్చామని వారు వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని చెప్పారు. తుఫానుకు సంబంధించి ఏ విధమైనటువంటి అత్యవసరమైన పరిస్థితి ఉన్న వెంటనే క్యాంపు కార్యాలయంలో తెలియజేయవలసిందిగా ఆయన కోరారు

అక్షర విజేత
బుధవారం- 29 -అక్టోబర్- 2025

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆహార పంపిణీ



చిలకలూరిపేట **(అక్షర విజేత)** : చిలకలూరిపేట పట్టణంలోని తుఫాన్ నేపథ్యంలో మాజీ మంత్రి విడదల రజిని, నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు వర్షా ప్రభావం వల్ల ప్రజలు ఇబ్బంది పడే ప్రాంతాలలో సందర్శించి వారికి ఆహారం పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా ఏమైనా సమస్యలుంటే వారికి అందుబాటులో ఉండవలసిందిగా ఆదేశించడం జరిగింది వారి యొక్క ఆదేశాల మేరకు ఈరోజు చిలకలూరిపేట పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలకి ఆహార పొట్లాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ దరియా వలి , పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ జమీర్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి బడే మియా, కౌన్సిలర్ మహబూబ్ సుభాని ( డీలర్ ), పార్టీ సీనియర్ నాయకులు అహ్మద్ అలీ ,షేక్. నజీర్ , షేక్ ఖాజావలి , 14వ వార్డు ప్రెసిడెంట్ జాన్ సైదా , 21వ వార్డు ప్రెసిడెంట్ అన్నపురెడ్డి , విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆసిఫ్, వాణిజ్య విభాగం అధ్యక్షులు అహ్మద్ , 24 వ వార్డు అధ్యక్షులు బాజీ బాబా , నూరు, హసన్ అలీ, హర్షఫ్,దావూద్, అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తుఫాన్ సహాయక చర్యల్లో మున్సిపల్ అధికారులు

## పట్టణంలో విస్తృతంగా పర్యటిస్తున్న కమిషనర్ పీ శ్రీహరిబాబు



చిలకలూరిపేట **(అక్షర విజేత)** : చిలకలూరిపేట మొంథా తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు ప్రతిష్టమైన చర్యలు తీసుకున్నారు. పలువురు అధికారులను బృందాలు గా ఏర్పాటు చేసి శివారు ప్రాంతాలు లోతట్టు ప్రాంతాలు.టెయిల్ పాండ్ ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ పి శ్రీ హరి బాబు అన్ని ప్రాంతాలను పరిశీలించారు. అన్న క్యాంటీన్ లో ఆహార పదార్థాలు అందుబాటులో ఉంచాలని సూచనలు చేశారు. పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగేలా చర్యలు తీసుకున్నారు.. నాలుగు చోట్ల పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తుఫాను ప్రభావం తగ్గేవరకు అందరూ అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు.

# లోతట్టు ప్రాంత ప్రజలకి అభయహస్తం..

## మొంథా తుఫాన్‌పై 3వ డివిజన్ వైసీపీ ఇంచార్జి అలెర్ట్!

## భోజన వసతి కల్పిస్తూ.. అన్నివేళలా అందుబాటులో అక్కలరెడ్డి నారాయణ రెడ్డి







**(అక్షర విజేత)** : నెల్లూరు బ్యూరో: మొంథా తుఫాన్ ప్రభావంతో జిల్లావ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాల హెచ్చరికలు వాతావరణ శాఖ జారీ చేస్తున్న నేపథ్యంలో నెల్లూరు సిటీ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ మరియు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా మూడవ డివిజన్ రాజీవ్ గాంధీ కాలనీ, దీన దయాల్ నగర్ మరియు పలు ప్రాంతాలలో 3వ డివిజన్ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ అక్కల రెడ్డి నారాయణరెడ్డి లోతట్టు ప్రాంతాలలో విస్తృతంగా పర్యటిస్తు ప్రజల వద్దకు వెళ్లి వారి యొక్క యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరేవేసే దిశగా అన్ని చర్యలు తీసుకునేందుకు తమ వైసిపి నాయకులనుండి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరు సహాయక చర్యలను పాల్గొంటున్నారని వారికి అవసరమైన అత్యవసర సరుకులు మరియు వైద్య సేవలు అన్నివేళలా అందించేందుకు తాము అన్ని చర్యలు తీసుకున్నామని ప్రజలకు భరోసాన్ని ఇవ్వడం జరిగింది. తీవ్ర వాయుగుండం వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఏ నిమిషం ఎలా ఉంటుందో అంచనా వేయలేమని మీ తీవ్ర తుఫాను కాస్త తగ్గుముఖం పట్టే వరకు ప్రతి ఒక్కరూ ఇళ్లల్లోనే ఉంటూ, సురక్షిత ప్రాంతాలలోనే ఉండాలని కోరారు. అదేవిధంగా మధ్యాహ్నం లోటతు ప్రాంత ప్రజలందరికీ భోజన వసతి కల్పించి వారికి మూడవ డివిజన్ వైయస్సార్సీపి ఇంచార్జ్ అక్కల రెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ భోజనాల పంపిణీ కార్యక్రమం లో అభిషేక్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, హరిబాబు, ప్రకాష్ వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాలు లొ ప్రజలను పరామర్శించిన ఎమ్మెల్యే:: గణబాబు



గోపాలపట్నం:: **(అక్షర విజేత):** ముంథా తుపాను తీవ్రరూపం దాల్చనున్న నేపేధ్యంలొ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని పునరావాస కేంద్రాలు లొ ఉన్న బాదితులను నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు మంగళవారం సాయంత్రం పరామర్శించారు,దీనిలొ భాగంగా గోపాలపట్నం లక్ష్మీ నగర్ లొ గల బోర్డు స్కూల్లో పునరావాసం పొందుతున్న కొండవాలు ప్రాంతాల ప్రజలను పరామర్శించి వారి బాగోగులు ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలి సూచించారు, కార్యక్రమంలో గోపాలపట్నం మండల స్పెషల్ ఆఫీసర్ మాధవి,జోనల్ కమిషనర్ శంకర్రావు,జివిఎంసి అధికారులు పాల్గొన్నారు.

# తుఫాను ముందస్తు చర్యలు

## పేటలో ప్రధాన కాలువ పూడికతీత పనులు యుద్ధప్రాతిపదికన



చిలకలూరిపేట **(అక్షర విజేత):** రాబోయే తుఫానుల ముప్పు నేపథ్యంలో, చిలకలూరిపేట పట్టణంలో మురుగునీటి పారుదలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలను మున్సిపాలిటీ అధికారులు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా, ముఖ్యంగా వర్షపు నీరు నిలిచే సమస్యను నివారించేందుకు ఓల్డ్ బరన్ నగర్ ప్రధాన కాలువలో పేరుకుపోయిన పూడికలను తొలగించే పనులు యుద్ధప్రాతిపదికన ప్రారంభించారు.భారీ వర్షాల సమయంలో మురుగునీరు సాఫీగా పారేలా చూడటం ఈ పనుల ప్రధాన ఉద్దేశం. ఎలాంటి పరిస్థితినైనా సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలనే లక్ష్యంతో మున్సిపల్ సిబ్బంది ఈ పూడికతీత పనులను చురుకుగా నిర్వహిస్తున్నారు.పనులను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్ఈ అత్యవసర పనులను మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా, ఆయన దగ్గరుండి పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ, సిబ్బందికి ఎప్పటికప్పుడు తగిన సూచనలు ఇస్తున్నారు. పూడికతీత పనులు వేగంగా,ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. వీరితోపాటు డివిజన్-2 సానిటరీ ఇన్‌స్పెక్టర్ సునీత, మేస్త్రీలు, పారిశుధ్య సిబ్బంది ఈ పనుల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. పట్టణంలో మురుగునీరు నిలవకుండా డివిజన్-2 పరిధిలో పారిశుధ్య పనులను కూడా అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

# గర్భిణీ స్త్రీల సంరక్షణకు పిహెచ్సి ముందస్తు జాగ్రత్తలు....





కోటనందూరు **(అక్షర విజేత):** మొంథా తుఫాన్ నేపథ్యంలో కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గర్భిణీ స్త్రీల సంరక్షణకు అన్ని జాగ్రత్తలు పీహెచ్సీ సిబ్బంది తీసుకున్నారు. సచివాలయం 1, 2 లలో గర్భిణీ స్త్రీలు యొక్క ఇంటింటికి వెళ్లి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరికైనా ఏమైనా ఇబ్బందులు ఉన్నా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉండాలని తెలియజేసి క్యాంపు నిర్వహించారు. వర్షా ప్రభావం ఈ మూడు రోజులు అధికంగా ఉంటుందని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవసరమైతే అందుబాటులో ఉంటామని సిబ్బంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, ఏఎన్ఎం వెంకటలక్ష్మి, ఆశాలు నూక రత్నం, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల రాజ్యాంగ హక్కు

## ప్రభుత్వం పీపీపీ విధానాన్ని రద్దుచేయాలి

## వైద్య కళాశాల నిర్మాణం అభివృద్ధి ప్రభుత్వమే చేపట్టాలి

## ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్

## న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ ధ్వజమెత్తారు



చిలువూరు**(అక్షర విజేత)** : వైద్య విద్య,ఆరోగ్య రక్షణ భద్రత ప్రజల(పేద ప్రజల) రాజ్యాంగ హక్కు ప్రజా (పేద ప్రజల)వైద్యా విద్యా హక్కు ఆరోగ్య రక్షణ రక్షణ ప్రభుత్వ కనీస ప్రాథమిక బాధ్యత ప్రజా(పేద ప్రజల)రాజ్యాంగ హక్కులకు డేంజర్ బెల్స్ మోగిస్తున్న విఘాతం కలిగిస్తున్న పీపీపీ విధానం పీపీపీ విధాన పరమార్థం ప్రధానోద్దేశం ప్రైవేటీకరణే వైద్య విద్యా ప్రజా ఆరోగ్యం హక్కుల రక్షణకై చిత్తశుద్ధితో పని చేసిన నాటి జగన్ ప్రభుత్వం భారీ ఎత్తున వైద్య కళాశాలల ఏర్పాటుకు సన్నద్ధం తాత్కారణంగా జగన్ కు కీర్తి ప్రతిష్టలు దక్కుతాయనే అక్కసు కుట్రతో తెరపైకి పీపీపీ విధానం లక్షల కోట్లతో రాజధాని నిర్మాణం అభివృద్ధికి నడుం బిగించిన చంద్రబాబు కనీసం సం.నికి 1000 కోట్లతో వైద్య కళాశాలలు అభివృద్ధి చేయలేదా ?ఇది ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక విధానమే వైద్య విద్యా ప్రజా ఆరోగ్యాన్ని కార్పొరేట్లకు ధారాదత్తం చేసే కుట్ర ప్రభుత్వం పీపీపీ విధానాన్ని రద్దుచేయాలి వైద్య కళాశాల నిర్మాణం అభివృద్ధి ప్రభుత్వమే చేపట్టాలి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నూతన వైద్య కళాశాలల నిర్మాణం , అభివృద్ధి నిర్వహణ తదితర అంశాలను పీపీపీ విధానానికి అప్పజెప్పడం ద్వారా చంద్రబాబు ముఖ్యమంత్రిత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల అంబేద్కర్ రాజ్యాంగ వైద్య విద్య ప్రజారోగ్య రక్షణ భద్రతా హక్కులను ఉల్లంఘిస్తున్నదని ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ ధ్వజమెత్తారు. ప్రజల రాజ్యాంగ హక్కులను కాపాడాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వానిదని కానీ అందుకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. సదరు వైద్య కళాశాలలను నాటి జగన ప్రభుత్వం కృషి చేసిందన్నారు.ఎక్కడ జగన్ కు జగన్ ప్రభుత్వానికి మంచి పేరొస్తుందనే కుట్రతో చంద్రబాబు ప్రభుత్వం వ్యవహార శైలి ఉందన్నారు.లక్షల కోట్లతో అమరావతి రాజధాని నిర్మాణానికి అభివృద్ధికి పాటు పడుతున్న చంద్రబాబు ప్రభుత్వం సం.కి కనీసం రూ 500 కోట్లు ఖర్చుపెట్టి వైద్య కళాశాలను అభివృద్ధి చేసి చిత్తశుద్ధి రంజిత్వానికి లేకపోవడం శోచనీయం అన్నారు. వైద్యం , ప్రజారోగ్యం ప్రభుత్వ ముఖ బాధ్యత అని ఊక దంపుడు ప్రసంగాలు చేస్తున్న చంద్రబాబు కార్య రూపంలో అందుకు విరుద్ధంగా ప్రవర్తించడం క్షమించరాని నేరం అని నాగరాజు మాదిగ అన్నారు. ప్రజలు అధికారం ఇచ్చింది వారి రాజ్యాంగ హక్కులను కాపాడటానికి గుర్తు పెట్టుకోవాలని అందుకు విరుద్ధంగహక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్న ప్రభుత్వాలను తమ ఓటు హక్కు ద్వారా కూలదోసే అధికారం కూడా ప్రజలు ఉన్నదనే నగ్న సత్యాన్ని ప్రభుత్వాలు గుర్తెరగాక పోతే అందుకు తగిన మూల్యం చంద్రబాబు కూటమి ప్రభుత్వం చెల్లించక తపదని నాగరాజు మాదిగ హెచ్చరించారు.





# ముంథా తుఫాను ప్రభావిత గ్రామాలను సందర్శించిన ప్రభుత్వ విప్ దివ్య...

## పునరావాస కేంద్రాలను సందర్శించిన ఎంపీ, ఎమ్మెల్యే.







కోటనందూరు **(అక్షర విజేత):** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం అపద్బాంధవి యనమల దివ్య తుపాన్ ప్రభావిత గ్రామాలను సందర్శించారు. ప్రజలకష్టాలను భుజాన వేసుకున్న ప్రభుత్వ విఫ్ యనమల దివ్య ఆస్థి ప్రాణ నష్టం జరగకుండా దూర దృష్టి తో అటు అధికార యంత్రాంగాన్ని ఇటు పార్టీ యంత్రాంగాన్ని సర్వసిద్ధం చేసి ముందస్తు చర్యలు ఉపశమనం కలిగించాయి. ఇవాళ జోరు వానలో ప్రభుత్వ విఫ్ యనమల దివ్య సముద్రం ఒడ్డున ఉన్న చోడిపిల్లిపేటను సందర్శించిన ఆమె మత్స్య కార కుటుంబాలను పరామర్శించారు.పునరావాసం సహాయక కార్యక్రమాలపై తుపాన్ బాధితులను అడిగి తెలుసుకున్నారు.అధైర్యం వద్దు మీకు నేను తోడుంటానని భరోసా ఇచ్చారు.అనంతరం సహాయక కార్యక్రమాలపై అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే ఆపత్కాలంలో ప్రజలకు అండగా నిలవాలన్నారు బోట్లు సేఫ్ మత్స్యకార నేతలను అభినందించిన యనమల దివ్య చల్లని తల్లి మాదివ్యమ్మ..పొంచి ఉన్న తుపాన్ సమయంలో తమ బోట్లు ఏమవుతాయోనన్న దిగాలు పడిన జాలర్లు నేనున్నానని భరోసా ఇచ్చిన యనమల దివ్య చొరవతో బోట్లన్నీ సేఫ్ అని గంగపుత్రులు ఎమ్మెల్యే దివ్య ముందుచూపుపై ప్రశంసలు కురిపించారు.తుపాన్ ప్రభావిత ప్రాంతాల పర్యటనలో భాగంగా ఇవాళ సీనియర్ నేత యనమల రాజేష్, తొండంగి నేతలతో కలిసి ఆమె పోర్టును పరిశీలించారు.సముద్రంలో నిలిచి ఉన్న దాదాపు 300 బోట్లను ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మత్స్య కార నేతలు ఒడ్డుకు చేర్చారు. ఇక్కడ పరిస్థితులను క్షేత్ర స్థాయి పరిశీలన చేసిన ఆమె మత్స్యకారుల బోట్లను సురక్షితం చేసిన నాయకగణాన్ని అభినందించారు.మోకాలి లోతు నీటిలో నడిచి వెళ్ళిన ఎమ్మెల్యే మోకాలి లోతు నీటిలో నడిచి వెళ్ళిన ప్రభుత్వ విఫ్ యనమల దివ్య తొండంగి మండలం పెరుమాళ్ళపురం పంచాయితీలో ఇంటింటికీ వెళ్లి తుపాన్ బాధితులను పరామర్శించారు.తుపాన్ కు చిగురుటాకులా వణుకుతున్న పెరుమాళ్ళపురం ఆవుల మంద తదితర గ్రామాలకు వెళ్ళిన యనమల దివ్య జడివానను సైతం లెక్కచేయకుండా ఆమె సహాయక కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.పునరావాస కేంద్రాలు అక్కడ అమలు చేస్తున్న సహాయక కార్యక్రమాలను అధికారులు ఆమె కు వివరించారు నష్ట నివారణ చర్యలపై దృష్టి పెట్టారని ఆదేశించిన ఆమె బాధితులను కంటికి రెప్పలా కాపాడాలన్నారు. పునరావాస కేంద్రాలను సందర్శించిన ఎంపీ ఎమ్మెల్యే .తొండంగి మండలం గడ్డి పేట, బుచ్చియ్యపేట, గ్రామాల్లో పునరావాస కేంద్రాలను ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తో కలిసి ప్రభుత్వ విఫ్ యనమల దివ్య సందర్శించారు.వరద బాధితులను పరామర్శించిన ఎంపీ ఎమ్మెల్యే తుఫాన్ తీవ్రతను ఎప్పటికప్పుడు కూటమి ప్రభుత్వం సమీక్షిస్తూ అవసరమైన సహాయక కార్యక్రమాలు చేపడుతుందన్నారు తీర గ్రామాల ప్రజలకు అధికార యంత్రాంగం కూటమి శ్రేణులు చేదోడువాదోడుగా నిలుస్తారని విపత్తు బారిన పడకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని హామీ ఇచ్చారు.సీనియర్ నాయకులు యనమల రాజేష్ చింతంనీడి అబ్బాయి,యనమల లక్ష్మణరావు మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సాఫ్ట్ వేర్ కు ఉజ్వాల భవిష్యత్తు

## ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ జగపతి రాజు




తాడేపల్లిగూడెం **(అక్షర విజేత):** పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: రాబోయే కాలంలో సాఫ్ట్వేర్ కు ఉజ్వల భవిష్యత్తు ఉందని భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ మంతెన జగపతి రాజు పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం కామాక్షి కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన ఇమ్మీ ఇన్స్టిట్యూట్ ను వాసవి ఇంజనీరింగ్ సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ చలంచర్ల సుబ్బారావు తో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాఫ్ట్వేర్ రంగం ఎప్పటికీ అంతరించి కోదన్నారు . కంప్యూటర్ వచ్చిన కొత్తలో ఉద్యోగాలు అందరూ భావించారని అయితే నేడు అదే కంప్యూటర్ ద్వారా లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. జొమాటో వంటి సంస్థలు హోటల్స్ ను ఏర్పాటు చేయనప్పటికీ ఆ సంస్థ ద్వారా వేలాదిమంది ఉద్యోగులు ఉపాధి పొందుతున్నారన్నారు. కళాశాలలో నేర్చుకున్న పాఠాలే జీవితం కాదని సదాగా నేర్చుకోవాల్సింది ఎంత ఉందన్నారు. ఇనిస్టిట్యూట్ను ఏర్పాటు చేసిన నవీన్ పట్టుదల రాబోయే తరాలకు స్ఫూర్తిని ఇస్తుందన్నారు. వాసవి ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ చలంచర్ల సుబ్బారావు మాట్లాడుతూ నేడు అత్యధిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆకాంక్షిస్తున్నాయని ప్రత్యేక ప్రతిభ ఉంటేనే ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి అన్నారు. తమ కళాశాలలో చదువుకుని బయటికి వచ్చిన నవీన్ 10 మందికి ఉద్యోగాలు కల్పించాలని ఆశయంతో ఔత్సాహిక మారి సాఫ్ట్వేర్ ఇన్స్టిట్యూట్ ను ఏర్పాటు చేయడం గర్వంగా ఉందన్నారు. తమ కళాశాల విద్యార్థులకు సంబంధించి నవీన్ కుమార్ ఆయన బృందం సాంకేతిక సహకారం తీసుకుంటామ న్నారు. భవిష్యత్తులో ఈ సంస్థ దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మీ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకుడు నవీన్ కుమార్ మాట్లాడుతూ అపజయాల ద్వారానే విజయం సాధ్యమన్నారు. పదిమందికి ఉపాధి కల్పించాలని తన లక్ష్యం అన్నారు. తన సంస్థల ద్వారా వందల మందికి కోర్సులు నేర్పిస్తానని తాను చూపిన మార్గంలో సాఫ్ట్వేర్ అప్లికేషన్ నేర్చుకుని సద్వినియోగం చేసుకుంటే జీవితంలో విజయం సాధిస్తారని చెప్పారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ కు ఆదాయవనరులుగా మారతానని తాను ఏపీ బ్లడ్ బ్యాంక్ పేరుతో సాఫ్ట్వేర్ రూపొందించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అపాయింట్మెంట్ కోసం ఎదురుచూస్తున్నానని చెప్పారు. తన అభివృద్ధిలో అందరి సహకారం కావాలని తన తండ్రి తన ఒక్కడినే చదివించాలని తానకు మాత్రం వందలాదిమంది పేద విద్యార్థులకు విద్యను అందించాలని ఆకాంక్ష ఉందన్నారు. సమావేశంలో ఎస్ ఆర్ కె ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ రాజు, పి ఈ టి సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ ను సందర్శించిన డాక్టర్ పూజిత



రామకుప్పం.**(అక్షర విజేత):** మండల పరిధిలోని విజలాపురం వైద్యాధికారి డాక్టర్ పూజిత మరియు వైద్య బృందం విజలాపురంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్ మరియు కేజీబీవీ హాస్టల్లో వైద్య సిబ్బంది సందర్శించి పిల్లలందరికీ హెల్త్ చెకప్ రక్త పరీక్షలు జరిపించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పూజిత మాట్లాడుతూ ఆరోగ్య విషయంలో వ్యక్తిగత శుభ్రత తీసుకోవాలని సూచించారు జ్వరం ఉన్న పిల్లలకు మందులు మాత్రలు అందించారు అదేవిధంగా హాస్టల్ సిబ్బందికి ఉపాధ్యాయులకు నీటిని వేడి చేసి ఇవ్వాలని తెలిపారు ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బాలు మరియు ఆశ వర్కర్లు ఉపాధ్యాయులు వైద్య బృందం పాల్గొన్నారు

# అమీనసాహేబ్ పాలెంలో వాగు ముంపు

## 8 కుటుంబాల తరలింపు



అమీనసాహేబ్ పాలెం **(అక్షర విజేత):** నాదెండ్ల మండలం, అమీనసాహేబ్ పాలెం గ్రామంలో ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు. గ్రామంలోని కేంద్రీయ విద్యాలయం వెనుక వాగు ప్రక్కన నివసిస్తున్న 8 కుటుంబాలను తహశీల్దార్ మరియు రెవెన్యూ సిబ్బంది సురక్షిత ప్రాంతాలకు తరలించారు. భారీ వర్షాలు లేదా వాగులో వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ ప్రాంతంలోని ప్రజల భద్రతకు ఎటువంటి ప్రమాదం వాటిల్లకుండా ఉండేందుకు అధికారులు ఈ చర్య చేపట్టారు. ముందస్తు జాగ్రత్తలో భాగంగా ఈ కుటుంబాలను సురక్షిత ప్రదేశాలకు తరలించినట్లు తహశీల్దార్ తెలిపారు.

# గల్ఫ్ కార్మికులకు కఫాలా విముక్తి

70 ఏండ్లకు పైగా లక్షలాది మంది వలస కార్మికుల జీవితాలను నియంత్రించిన వివాదాస్పద కార్మిక స్పాన్సర్‌షిప్ విధానం కఫాలాను సౌదీ అరేబియా సర్కార్ ఇటీవల రద్దు చేసింది. 2025 జూన్‌లో ప్రతిపాదించిన ఈ సంస్కరణ గల్ఫ్ కార్మిక జీవితాల్లో వచ్చిన అత్యంత కీలకమైన మార్పుల్లో ఒకటిగా చెప్పవచ్చు. సౌదీ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో దాదాపు 1.3 కోట్ల మంది విదేశీ కార్మికులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుతుంది. వీరిలో 26 లక్షల మందికి పైగా భారతీయులు కూడా ఉన్నారు. కఫాలా అంటే అరబిక్‌లో 'స్పాన్సర్‌షిప్' అని అర్థం. ఈ విధానం కింద స్థానికంగా కఫీల్ అని పిలిచే యజమాని విదేశీ కార్మికుడికి వీసా స్పాన్సర్ చేస్తాడు. ఆ కార్మికుల మకాం బాధ్యతను కూడా ఆయనే తీసుకుంటాడు. 1950లలో గల్ఫ్ ప్రాంతంలో భారీగా చమురు నిక్షేపాలు బయటపడ్డాయి. దాంతో విదేశాల నుంచి గల్ఫ్‌కు కార్మికుల తాకిడి ఎక్కువైంది. ఈ నేపథ్యంలో కార్మికుల వలసను నియంత్రించేందుకు నాడు కఫాలా విధానాన్ని ప్రవేశపెట్టారు. అయితే, కాలక్రమేణా ఈ వ్యవస్థ దోపిడీ, అసమతుల్యతకు ప్రతీకగా మారిపోయింది. కఫీల్‌లు విదేశీ కార్మికుల పాస్‌పోర్ట్‌లను జప్తు చేసుకోవడం, వేతనాలు ఇవ్వకపోవడం లేదా ఆలస్యంగా ఇవ్వడం, దేశం విడిచి వెళ్లకుండా అడ్డుకోవడం లాంటివి చేసేవారు. ఈ విధానం కింద కార్మికులు తమ స్పాన్సర్ (కఫీల్) అనుమతి లేకుండా ఉద్యోగాలు కూడా మారలేరు. దేశం విడిచి వెళ్లలేరు. అంతేకాదు, తమ పట్ల జరుగుతున్న అన్యాయాలపై ఫిర్యాదు కూడా చేయలేరు. ఇండ్లల్లో పనిచేసే కార్మికులు, ముఖ్యంగా మహిళలు ఒంటరితనంతో కుంగిపోయేవారు. అధిక పని గంటలతోపాటు శారీరక వేధింపులను ఎదుర్కొనేవారు. ఈ నేపథ్యంలో మానవ హక్కుల సంఘాలు ఈ విధానాన్ని 'ఆధునిక బానిసత్వం'గా అభివర్ణించాయి. సౌదీ అరేబియా శ్రామిక శక్తి ఎక్కువగా వలసదారులపైనే ఆధారపడి ఉంది. అక్కడి జనాభాలో దాదాపు 1.34 కోట్ల మంది (42 శాతం) ఇండ్లు, వ్యవసాయం, నిర్మాణ తదితర రంగాల్లో పనిచేసే విదేశీ కార్మికులే ఉండటం గమనార్హం. వీరిలో అత్యధికులు భారత్, బంగ్లాదేశ్, నేపాల్, ఫిలిప్పీన్స్ దేశాలకు చెందినవారే. వలస కార్మికుల అవస్థల నేపథ్యంలో ఈ స్పాన్సర్‌షిప్ విధానాన్ని సంస్కరించాలని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌వో)తో పాటు వివిధ దేశాల ప్రభుత్వాలు ఏండ్లుగా గల్ఫ్ దేశాలను కోరుతున్నాయి. ఈ విధానం బలవంతపు శ్రమ, మానవహక్కుల ఉల్లంఘనలకు దారితీస్తున్నదని ఆరోపిస్తున్నాయి. ఒకవైపు అంతర్జాతీయ ఒత్తిళ్లు, మరోవైపు గల్ఫ్ రీజియన్‌లో మార్పులు చోటుచేసుకుంటున్న తరుణంలో సౌదీ ప్రభుత్వం కూడా తమ వలస విధానాన్ని సంస్కరించింది. 2022 ఫిఫా ప్రపంచ కప్ నిర్వహణకు ముందు ఖతార్ తన వలస కార్మిక విధానాన్ని సవరించింది. ఇది ఇతర గల్ఫ్ దేశాలకు ఒక మార్గదర్శకంగా నిలిచింది. కాగా, ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ విజన్-2030లో భాగంగా సౌదీ అరేబియా ప్రభుత్వం కార్మిక విధానంలో మార్పులు చేసింది. ఇది సమాజాన్ని ఆధునీకరించడానికి, ఆర్థిక వ్యవస్థను వైవిధ్యం దిశగా నడిపించడానికి, ప్రపంచవ్యాప్తంగా ప్రగతిశీల ఇమేజ్‌ను ప్రదర్శించడానికి రూపొందించిన ప్రతిష్టాత్మక ప్రణాళిక అని చెప్తున్నారు. ప్రస్తుతమున్న స్పాన్సర్‌షిప్ ఆధారంగా కాకుండా, కొత్త విధానంలో కాంట్రాక్ట్ ఆధారంగా విదేశీ కార్మికులకు సౌదీలో ఉపాధి లభిస్తుంది. ఇకపై విదేశీ కార్మికులు తమ యజమాని అనుమతి లేకుండానే

## డయాబెటిస్ ఉన్న వారు గుడ్డు తినొచ్చా..? తింటే ఎన్ని తిన్నాలి..




గుడ్లలో పోషకాలు పుష్కలంగా ఉండటం వల్ల వాటిని సూపర్‌ఫుడ్‌గా పరిగణిస్తారు. గుడ్లను కేవలం 2 నిమిషాల్లో వండవచ్చు. వివిధ రకాల వంటకాలను తయారు చేయడానికి ఉపయోగించవచ్చు. కాబట్టి, ప్రపంచవ్యాప్తంగా గుడ్లు అందరికీ ఇష్టమైన ఆహారం. అవి చవకైనవి, పోషకమైనవి. సులభంగా అందుబాటులో ఉంటాయి. వాటి ధర కూడా ఇతర ఆహారాల కంటే చాలా తక్కువ. అంతేకాదు.. రక్తంలో చక్కెరను నియంత్రించే గుణం కూడా గుడ్లకి ఉందని నిపుణులు చెబుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. గుడ్లు తినడం వల్ల చాలా శరీరానికి చాలా రకాల ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ సమస్యలతో బాధపడుతున్నవారికి గుడ్లు తినడం చాలా మంచిది. అంతేకాదు%ొ% గుడ్లు తినేవారిలో మధుమేహం సమస్యలు సులభంగా నియంత్రణలో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. గుడ్డు తీసుకోవడం వల్ల టైప్ 2 మధుమేహం తగ్గి రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయని చెబుతున్నారు. వారానికి నాలుగు గుడ్లు తింటే బ్లడ్ షుగర్ అదుపులో ఉంటుంది. నాలుగు కంటే ఎక్కువ గుడ్లు తినడం వల్ల అదనపు ప్రయోజనం ఉండదు అంటున్నారు నిపుణులు. వారానికి నాలుగు గుడ్లు తినడం వల్ల గ్లూకోజ్, మెటబాలిజం, ఇన్ఫ్లమేషన్ స్థాయిలు తగ్గుతాయి. ఇది టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇంకా చెప్పాలంటే ఉదయాన్నే గుడ్డు తింటే అది మరింత ప్రయోజనకరంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో చాలా మందిని వేధిస్తున్న ప్రధాన ఆరోగ్య సమస్యగా మారింది మధుమేహం. దీర్ఘకాలం బాధించే ఈ మొండి వ్యాధిని నయం చేయడం చాలా కష్టం. ఎందుకంటే.. దీనికి ఇంకా నివారణ లేదు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం,మనం తీసుకునే ఆహారంలో మార్పులు చేయడం ద్వారా ఈ వ్యాధిని నియంత్రించవచ్చని అంటున్నారు. బ్లడ్ షుగర్‌తో బాధపడుతున్న వారు వైద్యుల సలహా మేరకు సరైనా ఆహారం తీసుకోవటం చాలా ముఖ్యం.డయాబెటిస్ ఉన్న వారు గుడ్డు తినొచ్చా..? తింటే ఎన్ని తిన్నాలి.. గుడ్లలో పోషకాలు పుష్కలంగా ఉండటం వల్ల వాటిని సూపర్‌ఫుడ్‌గా పరిగణిస్తారు. గుడ్లను కేవలం 2 నిమిషాల్లో వండవచ్చు. వివిధ రకాల వంటకాలను తయారు చేయడానికి ఉపయోగించవచ్చు. కాబట్టి, ప్రపంచవ్యాప్తంగా గుడ్లు అందరికీ ఇష్టమైన ఆహారం. అవి చవకైనవి, పోషకమైనవి. సులభంగా అందుబాటులో ఉంటాయి. వాటి ధర కూడా ఇతర ఆహారాల కంటే చాలా తక్కువ. అంతేకాదు.. రక్తంలో చక్కెరను నియంత్రించే గుణం కూడా గుడ్లకి ఉందని నిపుణులు చెబుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. డయాబెటిస్ ఉన్న వారు గుడ్డు తినొచ్చా..? తింటే ఎన్ని తిన్నాలి..గుడ్లు తినడం వల్ల చాలా శరీరానికి చాలా రకాల ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ సమస్యలతో బాధపడుతున్నవారికి గుడ్లు తినడం చాలా మంచిది. అంతేకాదు%ొ% గుడ్లు తినేవారిలో మధుమేహం సమస్యలు సులభంగా నియంత్రణలో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. గుడ్డు తీసుకోవడం వల్ల టైప్ 2 మధుమేహం తగ్గి రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయని చెబుతున్నారు. వారానికి నాలుగు గుడ్లు తింటే బ్లడ్ షుగర్ అదుపులో ఉంటుంది. నాలుగు కంటే ఎక్కువ గుడ్లు తినడం వల్ల అదనపు ప్రయోజనం ఉండదు అంటున్నారు నిపుణులు. వారానికి నాలుగు గుడ్లు తినడం వల్ల గ్లూకోజ్, మెటబాలిజం, ఇన్ఫ్లమేషన్ స్థాయిలు తగ్గుతాయి. ఇది టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇంకా చెప్పాలంటే ఉదయాన్నే గుడ్డు తింటే అది మరింత ప్రయోజనకరంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో చాలా మందిని వేధిస్తున్న ప్రధాన ఆరోగ్య సమస్యగా మారింది మధుమేహం. దీర్ఘకాలం బాధించే ఈ మొండి వ్యాధిని నయం చేయడం చాలా కష్టం. ఎందుకంటే.. దీనికి ఇంకా నివారణ లేదు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం,మనం తీసుకునే ఆహారంలో మార్పులు చేయడం ద్వారా ఈ వ్యాధిని నియంత్రించవచ్చని అంటున్నారు. బ్లడ్ షుగర్‌తో బాధపడుతున్న వారు వైద్యుల సలహా మేరకు సరైనా ఆహారం తీసుకోవటం చాలా ముఖ్యం.

## జుట్టు సమస్యలకు మునగాకు ప్యాక్..!
## ఆరోగ్యమే కాదు అందానికీ మంచిదట.. ఎలా వాడాలంటే..




మునగాకు.. ఆరోగ్యానికి చాలా మంచిదని మనందరికీ తెలిసిందే. అయితే, కేవలం ఆరోగ్యానికి మాత్రమే కాదు. జుట్టుని పెంచడంలో, జుట్టుని బలంగా చేయడంలో కూడా మునగాకు ముందు వరుసలో ఉంటుందని మీకు తెలుసా..? మునగలో ప్రోటీన్, విటమిన్స్, బేటా కెరోటిన్, అమైనో యాసిడ్స్‌లు ఉంటాయి. అంతేకాదు..మునగలో యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. దీని వల్ల డాండ్రఫ్‌ని దూరం చేస్తుంది. స్కాల్ప్ దురదని తగ్గిస్తుంది. సోరియాసిస్, తామరా వంటి బ్యాక్టీరియల్ సమస్యల్ని దూరం చేస్తుంది. మరిన్ని లాభాలు, ఎలా వాడాలో ఇక్కడ చూద్దాం..మునగాకులో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. మునగాకులో విటమిన్ ఏ, విటమిన్ బి, విటమిన్ సి, విటమిన్ ఇ, ఐరన్, జింక్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి జుట్టును మూలాల నుంచి బలంగా మార్చుతాయి. మునగాకు రసాన్ని కొబ్బరి నూనెలో కలిపి మరిగించి తలకు రాసుకోవాలి. ఇలా రాసుకోవడం వల్ల జుట్టు బాగా పెరుగుతుంది. మునగాకు రసం పోషకాలతో నిండి ఉంటుంది. ఈ రసాన్ని నేరుగా తలకు రాసుకుంటే జుట్టు రాలడం తగ్గుతుంది. లేదంటే, మునగాకులను పేస్ట్ చేసి పెరుగులో కలిపి తలకు మాస్క్‌లా వేసుకోండి. ఇది జుట్టుకు తేమని అందిస్తుంది. దీంతో జుట్టు మూలాల నుంచి బలంగా మారుతుంది. మునగాకు రసంలో ఉసిరి రసం కలిపి తలకు రాసుకుంటే జుట్టు బాగా ఎదుగుతుంది. స్కాల్ప్ హెల్త్ కూడా మెరుగుపడుతుంది. మునగాకుని పొడి చేసి హెయిర్ ప్యాక్‌గా అప్లై చేసుకోండి. ఈ ప్యాక్ అప్లై చేయడం వల్ల జుట్టు బలంగా, మృదువుగా మారుతుంది. మునగాకు పొడిలో తేనె కలిపి బాగా మిక్స్ చేయాలి. దీన్ని తలకు రాసుకుంటే జుట్టుకు కావాల్సిన పోషకాలు అందుతాయి. జుట్టు బాగా ఎదుగుతుంది. మునగాకు రసాన్ని ఖాళీ కడుపుతో తాగితే రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. దీంతో జుట్టు కుదుళ్లు బలంగా మారుతాయి. స్కాల్ప్ హెల్తీగా మారుతుంది. మునగాకు పేస్ట్‌లో నిమ్మరసం కలిపి పేస్ట్ తయారు చేయాలి. మునగాకు, నిమ్మరసం మాస్క్ కలిపి రాసుకుంటే చుండ్రు కూడా తగ్గుతుంది.జుట్టు సమస్యలకు మునగాకు ప్యాక్..! ఆరోగ్యమే కాదు అందానికీ మంచిదట.. ఎలా వాడాలంటే..మునగాకు.. ఆరోగ్యానికి చాలా మంచిదని మనందరికీ తెలిసిందే. అయితే, కేవలం ఆరోగ్యానికి మాత్రమే కాదు. జుట్టుని పెంచడంలో, జుట్టుని బలంగా చేయడంలో కూడా మునగాకు ముందు వరుసలో ఉంటుందని మీకు తెలుసా..? మునగలో ప్రోటీన్, విటమిన్స్, బేటా కెరోటిన్, అమైనో యాసిడ్స్‌లు ఉంటాయి. అంతేకాదు..మునగలో యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. దీని వల్ల డాండ్రఫ్‌ని దూరం చేస్తుంది. స్కాల్ప్ దురదని తగ్గిస్తుంది. సోరియాసిస్, తామరా వంటి బ్యాక్టీరియల్ సమస్యల్ని దూరం చేస్తుంది. మరిన్ని లాభాలు, ఎలా వాడాలో ఇక్కడ చూద్దాం.. మునగాకులో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. మునగాకులో విటమిన్ ఏ, విటమిన్ బి, విటమిన్ సి, విటమిన్ ఇ, ఐరన్, జింక్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి జుట్టును మూలాల నుంచి బలంగా మార్చుతాయి. మునగాకు రసాన్ని కొబ్బరి నూనెలో కలిపి మరిగించి తలకు రాసుకోవాలి. ఇలా రాసుకోవడం వల్ల జుట్టు బాగా పెరుగుతుంది. మునగాకు రసం పోషకాలతో నిండి ఉంటుంది.

ఈ రసాన్ని నేరుగా తలకు రాసుకుంటే జుట్టు రాలడం తగ్గుతుంది.లేదంటే, మునగాకులను పేస్ట్ చేసి పెరుగులో కలిపి తలకు మాస్క్‌లా వేసుకోండి. ఇది జుట్టుకు తేమని అందిస్తుంది. దీంతో జుట్టు మూలాల నుంచి బలంగా మారుతుంది. మునగాకు రసంలో ఉసిరి రసం కలిపి తలకు రాసుకుంటే జుట్టు బాగా ఎదుగుతుంది. స్కాల్ప్ హెల్త్ కూడా మెరుగుపడుతుంది. మునగాకుని పొడి చేసి హెయిర్ ప్యాక్‌గా అప్లై చేసుకోండి. ఈ ప్యాక్ అప్లై చేయడం వల్ల జుట్టు బలంగా, మృదువుగా మారుతుంది. మునగాకు పొడిలో తేనె కలిపి బాగా మిక్స్ చేయాలి. దీన్ని తలకు రాసుకుంటే జుట్టుకు కావాల్సిన పోషకాలు అందుతాయి. జుట్టు బాగా ఎదుగుతుంది.

# నువ్వులతో నమ్మలేని లాభాలు.. ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అవాక్కే.

నువ్వులు సాధారణంగా అందరి ఇళ్లలో కనిపిస్తాయి. నువ్వులను వివిధ రకాల వంటలలో ఉపయోగిస్తారు. నువ్వుల నూనె వంట నుండి పూజ వరకు ప్రతిదానిలోనూ ఉపయోగిస్తారు. ఈ నువ్వులు రెండు రకాలు, తెలుపు- నలుపు. నువ్వులను కాల్షియం మూలంగా పరిగణిస్తారు. నువ్వులు పాలలో కంటే రెండు రెట్లు అధిక కాల్షియం కలిగి ఉంటాయని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. దీనితో పాటు, నువ్వుల గింజలు ప్రోటీన్, ఇనుము, ఖనిజాలను కూడా కలిగి ఉంటాయి. నువ్వులను ఏ సీజన్‌లోనైనా తినొచ్చు. ముఖ్యంగా శీతాకాలంలో వాటిని తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. శీతాకాలంలో నువ్వులు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి..? వాటిని తినడానికి సరైన సమయం ఏది ఇప్పుడు తెలుసుకుందాం..నువ్వులలో పీచు పదార్థం ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన జీర్ణక్రియను అందిస్తుంది. పేగు పనితీరుకు మద్దతు ఇస్తుంది. మలబద్ధకం, ఇతర జీర్ణ సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నువ్వుల్లోని ఆరోగ్యకరమైన కొవ్వులు లిగ్నన్స్, ఫైటోస్టెరోల్స్ వంటి మొక్కల సమ్మేళనాలు ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లను తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నువ్వుల గింజల్లో ఉండే మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. ఇవి గుండె పనితీరును కూడా మెరుగుపరుస్తాయి. కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉండి ఆరోగ్యకరమైన కొవ్వులును ప్రోటీన్ అధికంగా ఉండే నువ్వులు అందిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తాయి. ఇవి చక్కెర పెరుగుదలను తగ్గిస్తాయి. విటమిన్ ఇ, ముఖ్యమైన ఫ్యాటీ యాసిడ్స్ చర్మాన్ని, జుట్టుకు పోషణ ఇస్తాయి. వాటిని ఆరోగ్యంగా, మెరిసేలా చేస్తాయి. నువ్వుల గింజల్లోని ఫైటోఈస్ట్రోజెన్లు మహిళల్లో రుతుక్రమం ఆగిపోయిన లక్షణాలను తగ్గించడంలో సహాయపడవచ్చు. హార్మోన్ల సమతుల్యతను ఇది కాపాడుతుంది. థైరాయిడ్ పనితీరుకైసెలీనియం, ఇతర ఖనిజాలు పుష్కలంగా ఉండటం వల్ల నువ్వులు థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తికి, మొత్తం థైరాయిడ్ ఆరోగ్యానికి సహాయపడతాయి. వామ్మో.. ఇదేం పాామురా సామీ.. ఆకారం మార్చుకుని అమాంతం ఎగిరిపోతుంది! నువ్వుల్లో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు, ఆర్థరైటిస్ లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. నువ్వుల్లో ఐరన్, రాగి, విటమిన్ బి6 వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరంలో ఆక్సిజన్ ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి హెల్ప్ చేస్తుంది. నువ్వుల గింజల్లో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి శరీరాన్ని ఆక్సీకరణ ఒత్తిడి, అకాల వృద్ధాప్యం నుంచి దూరం చేస్తాయి.నువ్వులతో నమ్మలేని లాభాలు.. ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అవాక్కే..!నువ్వులు సాధారణంగా అందరి ఇళ్లలో కనిపిస్తాయి. నువ్వులను వివిధ రకాల వంటలలో ఉపయోగిస్తారు. నువ్వుల నూనె వంట నుండి పూజ వరకు ప్రతిదానిలోనూ ఉపయోగిస్తారు. ఈ నువ్వులు రెండు రకాలు, తెలుపు- నలుపు. నువ్వులను కాల్షియం మూలంగా పరిగణిస్తారు. నువ్వులు పాలలో కంటే రెండు రెట్లు అధిక కాల్షియం కలిగి ఉంటాయని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. దీనితో పాటు, నువ్వుల గింజలు ప్రోటీన్, ఇనుము, ఖనిజాలను కూడా కలిగి ఉంటాయి. నువ్వులను ఏ సీజన్‌లోనైనా తినొచ్చు. ముఖ్యంగా శీతాకాలంలో వాటిని తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. శీతాకాలంలో నువ్వులు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి..? వాటిని తినడానికి సరైన సమయం ఏది ఇప్పుడు తెలుసుకుందాం..నువ్వులతో నమ్మలేని లాభాలు.. ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అవాక్కే..!నువ్వులలో పీచు పదార్థం ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన జీర్ణక్రియను అందిస్తుంది. పేగు పనితీరుకు మద్దతు ఇస్తుంది. మలబద్ధకం, ఇతర జీర్ణ సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నువ్వుల్లోని ఆరోగ్యకరమైన కొవ్వులు లిగ్నన్స్, ఫైటోస్టెరోల్స్ వంటి మొక్కల సమ్మేళనాలు ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లను తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.నువ్వుల గింజల్లో ఉండే మెగ్నీషియం, యాంటీఆకి ్సడెంట్లు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి.




ఇవి గుండె పనితీరును కూడా మెరుగుపరుస్తాయి. కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉండి ఆరోగ్యకరమైన కొవ్వులును ప్రోటీన్ అధికంగా ఉండే నువ్వులు అందిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తాయి. ఇవి చక్కెర పెరుగుదలను తగ్గిస్తాయి.విటమిన్ ఇ, ముఖ్యమైన ఫ్యాటీ యాసిడ్స్ చర్మాన్ని, జుట్టుకు పోషణ ఇస్తాయి. వాటిని ఆరోగ్యంగా, మెరిసేలా చేస్తాయి. నువ్వుల గింజల్లోని ఫైటోఈస్ట్రోజెన్లు మహిళల్లో రుతుక్రమం ఆగిపోయిన లక్షణాలను తగ్గించడంలో సహాయపడవచ్చు. హార్మోన్ల సమతు ల్యతను ఇది కాపాడుతుంది. థైరాయిడ్ పనితీరుకైసెలీనియం, ఇతర ఖనిజాలు పుష్కలంగా ఉండటం వల్ల నువ్వులు థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తికి, మొత్తం థైరాయిడ్ ఆరోగ్యానికి సహాయపడ తాయి.ఇవి కూడా చదవండి వామ్మో.. ఇదేం పాముురా సామీ.. ఆకారం మార్చుకుని అమాంతం ఎగిరిపోతుంది! నువ్వుల్లో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు, ఆర్థరైటిస్ లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరు స్తాయి. నువ్వుల్లో ఐరన్, రాగి, విటమిన్ బి6 వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరంలో ఆక్సిజన్ ప్రసరణను మెరుగు పరుస్తుంది. ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి హెల్ప్ చేస్తుంది. నువ్వుల గింజల్లో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి శరీరాన్ని ఆక్సీకరణ ఒత్తిడి, అకాల వృద్ధాప్యం నుంచి దూరం చేస్తాయి.

# శివుడికి అత్యంత ఇష్టమైన ఈ పువ్వు.. ఆ రోగాలకు రామబాణం..

మీ ఆరోగ్యాన్ని రక్షించండంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. అందువల్ల ఆహారం పై మరింత ప్రత్యేక శ్రద్ధ అవసరం. అపరాజిత పువ్వులతో తయారు చేసిన హెర్బల్ టీ వంటివి మీ మొత్తం ఆరోగ్యానికి మద్దతు ఇచ్చేవిగా పనిచేస్తాయి. అందుకే వీటిని మీ ఆహారంలో చేర్చుకోవడం చాలా ముఖ్యం. ఈ పువ్వును నీలకంఠ పువ్వు, శంఖపుష్పి లేదా బటర్‌ఫ్లై పీ పువ్వు అని కూడా పిలుస్తారు. అపరాజిత అనేది శివుడికి ఇష్టమైన పువ్వు.. ఈ పువ్వుతో తయారుచేసిన టీని ప్రతిరోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఆయుర్వేదా ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. ఇది మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మైగ్రేన్ల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మీ ఆరోగ్యాన్ని రక్షించండంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. అందువల్ల ఆహారం పై మరింత ప్రత్యేక శ్రద్ధ అవసరం. అపరాజిత పువ్వులతో తయారు చేసిన హెర్బల్ టీ వంటివి మీ మొత్తం ఆరోగ్యానికి మద్దతు ఇచ్చేవిగా పనిచేస్తాయి. అందుకే వీటిని మీ ఆహారంలో చేర్చుకోవడం చాలా ముఖ్యం. ఈ పువ్వును నీలకంఠ పువ్వు, శంఖపుష్పి లేదా బటర్‌ఫ్లై పీ పువ్వు అని కూడా పిలుస్తారు. అపరాజిత అనేది శివుడికి ఇష్టమైన పువ్వు.. ఈ పువ్వుతో తయారుచేసిన టీని ప్రతిరోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఆయుర్వేదా ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. ఇది మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మైగ్రేన్ల నుండి ఉపశమనం కలిగిస్తుంది. అపరాజిత పువ్వు మతపరమైన ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఔషధ గుణాలతో సమృద్ధిగా ఉన్న ఈ అందమైన పువ్వు శివుడికి ఇష్టమైనది. శివలింగానికి అపరాజిత పువ్వును సమర్పించడం వల్ల మీ జీవితానికి ఆనందం, విజయం, సానుకూలత లభిస్తాయని నమ్ముతారు. అలాంటి అపరాజిత పువ్వులు, ఇతర భాగాలలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయని మీకు తెలుసా. ఈ పూలతో చేసిన టీ తాగటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయి. వాటి గురించి మరింత తెలుసుకుందాం. అపరాజిత పువ్వులు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మెదడు పనితీరు నుండి జీర్ణక్రియ వరకు ప్రతిదానికీ అవి అద్భుతమైన ఔషధంగా పనిచేస్తాయి. మీరు ఆందోళన, అధిక ఒత్తిడితో బాధపడుతుంటే ఈ పువ్వులతో తయారు చేసిన టీ తాగడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అపరాజిత హెర్బల్ టీ తాగడం ద్వారా మీరు మీ ఒత్తిడికి వీడ్కోలు చెప్పవచ్చు. అవును, అపరాజిత పువ్వులతో తయారు చేసిన టీ ఒత్తిడిని తగ్గించడానికి, మంచి నిద్రను ప్రోత్సహించడానికి, మీ మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మీరు తరచుగా ఆందోళన, చిరాకు లక్షణాలను అనుభవిస్తే మీరు ఈ టీని తాగొచ్చు. రోడ్డు మీద దొరికిన గుడ్డు..ఇంటికితీసుకెళ్లిన జంట..ఆతర్వాత ఊహించని ఈ శక్తివంతమైన పువ్వు మెదడు ఆరోగ్యాన్ని పెంచడానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ హెర్బల్ టీని ప్రతిరోజూ తీసుకోవడం వల్ల




తెలివితేటలు మెరుగుపడతాయి. జ్ఞాపకశక్తి మెరుగవుతుంది. ఏకాగ్రత పెరుగుతుంది. తరచుగా తలనొప్పి లేదా మైగ్రేన్లతో బాధపడుతుంటే ఈ టీని తాగవచ్చు. ఈ టీ తేలికపాటి నుండి మితమైన తలనొప్పి , మైగ్రేన్లను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇంకా, ఇది మీ కంటి చూపుకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది.ఎలా తయారు చేయాలిఈ టీ తయారు చేయడం చాలా సులభం. ఒక కప్పు వేడి నీటిలో 5-6 బీన్స్ వేసి 8-10 నిమిషాలు నానబెట్టండి. తర్వాత, దాన్ని వడకట్టండి. మీ హెర్బల్ టీ తయారైనట్టే. వేడిగా ఉన్నప్పుడే తాగి ఆనందించండి. అయితే, ఈ టీని మీరు సాయంత్రం లేదా నిద్రవేళకు ఒక గంట ముందు తీసుకోవచ్చు.

# పబ్లిక్ టాయిలెట్స్‌కి వెళ్లినప్పుడు మీరూ ఈ తప్పులు చేస్తున్నారా?

రోజు మొత్తంలో పలు మార్లు చేతులు కడుక్కునే అలవాటు మిమ్మల్ని అనేక అంటు వ్యాధుల నుంచి మిమ్మల్ని రక్షిస్తుంది. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, వ్యాధులను నివారించడానికి సులభమైన, అత్యంత ప్రభావవంతమైన మార్గం తరచుగా చేతులు కడుక్కోవడం. ప్రతిరోజూ చేతులు కడుక్కోవడం ద్వారా ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియా మన శరీరంలోకి ప్రవేశించకుండా.. చేతులు కడుక్కునే అలవాటు మంచి పరిశుభ్రతను సూచిస్తుంది. ఇది అనేక అంటు వ్యాధుల నుంచి మిమ్మల్ని రక్షిస్తుంది. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, వ్యాధులను నివారించడానికి సులభమైన, అత్యంత ప్రభావవంతమైన మార్గం తరచుగా చేతులు కడుక్కోవడం. ప్రతిరోజూ చేతులు కడుక్కోవడం ద్వారా ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియా మన శరీరంలోకి ప్రవేశించకుండా నిరోధించవచ్చు. దీని ద్వారా వైరల్ ఇన్ఫెక్షన్లు, జ్వరం మొదలైన ఆరోగ్య సమస్యల నుంచి మనల్ని మనం రక్షించుకోవచ్చు. ప్రతి 3 విరేచన వ్యాధుల రోగులు, ప్రతి 5 జలుబు లేదా ఫ్లూ రోగులు సూక్ష్మజీవులు,చేతులపై ఉన్న బ్యాక్టీరియా కారణంగా వ్యాపిస్తాయి. అందువల్ల ఆరోగ్యం కోసం సబ్బుతో తరచుగా చేతులు కడుక్కోవడం చాలా ముఖ్యం. రోజు మొత్తంలో పలు మార్లు చేతులు కడుక్కోవడం వల్ల అతిసార వ్యాధులు 24 నుంచి 40%, పిల్లలలో జీర్ణశయాంతర వ్యాధులు 29 నుంచి 57%, జలుబు, ఫ్లూ వంటి వైరల్ వ్యాధులు 16 నుంచి 20% తగ్గుతాయని నివేదికలు చెబుతున్నాయి. అందుకే టాయిలెట్ ఉపయోగించిన తర్వాత వంట చేసే ముందు, తినడానికి ముందు, తుమ్మిన తర్వాత, దగ్గిన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవడం చాలా ముఖ్యం.చేతులు ఎందుకు కడుక్కోవాలంటే?మంచి ఆరోగ్యానికి చేతులు కడుక్కోవడం చాలా ముఖ్యం. ఇది పరిశు భ్రతలో ఒక భాగం. చేతులు కడుక్కోకపోతే లేదా సరిగ్గా కడుక్కోకపోతే వైరస్లు, బ్యాక్టీరియా చేతుల ద్వారా మన శరీరంలోకి సులభంగా ప్రవేశిస్తాయి. దీని కారణంగా మనం అనారోగ్యానికి గురవుతాం. అదే సబ్బుతో చేతులు కడుక్కోవడం వల్ల అనేక వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు. కేవలం చేతులు కడుక్కుంటే సరిపోదు.. చేతులను సరిగ్గా కడుక్కోవడం కూడా చాలా ముఖ్యం. సబ్బు, నీటితో మీ చేతులను కడిగిన తర్వాత శుభ్రమైన గుడ్డతో చేతులను తుడవాలి. ఇలా చేయడం ద్వారా చేతుల నుంచి వ్యాపించే వ్యాధులను నివారించవచ్చు. నోటిఫికేషన్‌పై వీడని సందిగ్ధత.. నవంబరులో ప్రకటన విడుదలయ్యేనా?చేతులు కడుక్కోవడానికి పద్ధతి ఇదే..ముందుగా మీ చేతులను నీటితో తడుపుకోవాలి.దీని తరువాత మీ అరచేతుల్లోకి సబ్బును తీసుకోవాలి.సబ్బు నురుగుతో మీ చేతులను బాగా రుద్దాలి.అరచేతులతో పాటు, వేళ్ల మధ్య ఉన్న ప్రాంతాలను కూడా పూర్తిగా శుభ్రం చేసుకోవాలి.ఆ తర్వాత చేతులను శు భ్రమైన నీటితో కడగాలి.దీని తరువాత చేతులను శుభ్రమైన టవల్ లేదా టిష్యూ పేపర్‌తో ఆరబెట్టుకోవాలి.ప్రపంచ ఆరోగ్య



సంస్థ ప్రకారం సబ్బుతో చేతులు కడుక్కునేటప్పుడు కనీసం 40 నుంచి 60 సెకన్ల పాటు సబ్బుతో చేతులను రుద్దడం అవసరం. అదేవిధంగా కనీసం 20 నుండి 30 సెకన్ల పాటు శానిటైజర్‌తో చేతులను రుద్దాలి. గమనిక: ఇందులో అందించిన విషయాలు సాధారణ సమాచారం కోసం మాత్రమే. మేము వాటిని నిర్ధారించడం లేదు. పూర్తి సమాచారం కోసం నిపుణులను సంప్రదించండి.పబ్లిక్ టాయిలెట్స్‌కి వెళ్లినప్పుడు మీరూ ఈ తప్పులు చేస్తున్నారా?రోజు మొత్తంలో పలు మార్లు చేతులు కడుక్కునే అలవాటు మిమ్మల్ని అనేక అంటు వ్యాధుల నుంచి మిమ్మల్ని రక్షిస్తుంది. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, వ్యాధులను నివారించడానికి సులభమైన, అత్యంత ప్రభావవంతమైన మార్గం తరచుగా చేతులు కడుక్కోవడం. ప్రతిరోజూ చేతులు కడుక్కోవడం ద్వారా ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియా మన శరీరంలోకి ప్రవేశించకుండా..చేతులు కడుక్కునే అలవాటు మంచి పరిశు భ్రతను సూచిస్తుంది. ఇది అనేక అంటు వ్యాధుల నుంచి మిమ్మల్ని రక్షిస్తుంది. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, వ్యాధులను నివారించడానికి సులభమైన, అత్యంత ప్రభావవంతమైన మార్గం తరచుగా చేతులు కడుక్కోవడం. ప్రతిరోజూ చేతులు కడుక్కోవడం ద్వారా ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియా మన శరీరంలోకి ప్రవేశించకుండా నిరోధించవచ్చు. దీని ద్వారా వైరల్ ఇన్ఫెక్షన్లు, జ్వరం మొదలైన ఆరోగ్య సమస్యల నుంచి మనల్ని మనం రక్షించుకోవచ్చు. ప్రతి 3 విరేచన వ్యాధుల రోగులు, ప్రతి 5 జలుబు లేదా ఫ్లూ రోగులు సూక్ష్మజీవులు,చేతులపై ఉన్న బ్యాక్టీరియా కారణంగా వ్యాపిస్తాయి. అందువల్ల ఆరోగ్యం కోసం సబ్బుతో తరచుగా చేతులు కడుక్కోవడం చాలా ముఖ్యం. రోజు మొత్తంలో పలు మార్లు చేతులు కడుక్కోవడం వల్ల అతిసార వ్యాధులు 24 నుంచి 40%, పిల్లలలో జీర్ణశయాంతర వ్యాధులు 29 నుంచి 57%, జలుబు, ఫ్లూ వంటి వైరల్ వ్యాధులు 16 నుంచి 20% తగ్గుతాయని నివేదికలు చెబుతున్నాయి. అందుకే టాయిలెట్ ఉపయోగించిన తర్వాత వంట చేసే ముందు, తినడానికి ముందు, తుమ్మిన తర్వాత, దగ్గిన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవడం చాలా ముఖ్యం.చేతులు ఎందుకు కడుక్కోవాలంటే?మంచి ఆరోగ్యానికి చేతులు కడుక్కోవడం చాలా ముఖ్యం. ఇది పరిశుభ్రతలో ఒక భాగం. చేతులు కడుక్కోకపోతే లేదా సరిగ్గా కడుక్కోకపోతే వైరస్లు, బ్యాక్టీరియా చేతుల ద్వారా మన శరీరంలోకి సులభంగా ప్రవేశిస్తాయి. దీని కారణంగా మనం అనారోగ్యానికి గురవుతాం. అదే సబ్బుతో చేతులు కడుక్కోవడం వల్ల అనేక వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు. కేవలం చేతులు కడుక్కుంటే సరిపోదు.. చేతులను సరిగ్గా కడుక్కోవడం కూడా చాలా ముఖ్యం. సబ్బు, నీటితో మీ చేతులను కడిగిన తర్వాత శు భ్రమైన గుడ్డతో చేతులను తుడవాలి. ఇలా చేయడం ద్వారా చేతుల నుంచి వ్యాపించే వ్యాధులను నివారించవచ్చు. నోటిఫికేషన్‌పై వీడని సందిగ్ధత.. నవంబరులో ప్రకటన విడుదలయ్యేనా?చేతులు కడుక్కోవడానికి పద్ధతి ఇదే..ముందుగా మీ చేతులను నీటితో తడుపుకోవాలి.దీని తరువాత మీ అరచేతుల్లోకి సబ్బును తీసుకోవాలి.సబ్బు నురుగుతో మీ చేతులను బాగా రుద్దాలి.అరచేతులతో పాటు, వేళ్ల మధ్య ఉన్న ప్రాంతాలను కూడా పూర్తిగా శుభ్రం చేసుకోవాలి.ఆ తర్వాత చేతులను శుభ్రమైన నీటితో కడగాలి.దీని తరువాత చేతులను శుభ్రమైన టవల్ లేదా టిష్యూ పేపర్‌తో ఆరబెట్టుకోవాలి.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం సబ్బుతో చేతులు కడుక్కునేటప్పుడు కనీసం 40 నుంచి 60 సెకన్ల పాటు సబ్బుతో చేతులను రుద్దడం అవసరం. అదేవిధంగా కనీసం 20 నుండి 30 సెకన్ల పాటు శానిటైజర్‌తో చేతులను రుద్దాలి. గమనిక: ఇందులో అందించిన విషయాలు సాధారణ సమాచారం కోసం మాత్రమే. మేము వాటిని నిర్ధారించడం లేదు. పూర్తి సమాచారం కోసం నిపుణులను సంప్రదించండి.

# వెంకన్న సేవలో హరే శ్రీనివాసా!



ఉమ్మడి ఏపీలో కలెక్టర్‌గా, కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అడ్మినిస్ట్రేటర్‌గా, స్పోర్ట్స్ అథారిటీ కమిషనర్‌గా, హౌజింగ్‌బోర్డు మేనేజింగ్ డైరెక్టర్‌గా, సమాచార సంబంధాల కమిషనర్‌గా, దేవాదాయశాఖ కమిషనర్‌గా, విద్యాశాఖ కమిషనర్, ఏపీ చలనచిత్ర అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా, సీఎంలకు మీడియా సలహాదారునిగా పలు ప్రభుత్వ శాఖలలో ఉద్యోగం చేసి చెరగని ముద్ర వేసుకున్నారు డాక్టర్ కేవీ రమణాచారి. ప్రభుత్వ అధికారిగానే కాదు, ప్రముఖ సాహితీవేత్తగా, హైదరాబాద్‌లోని కవులు, రచయిలతో పాటు జిల్లాలోని సాహితీవేత్తలను, కళాకారులను, రచయితలను ఆదరించి మనస్ఫూర్తిగా ప్రోత్సహిస్తూ నేటి యువతరానికి చేయూతనందించిన అధికారి కేవీ రమణాచారి. 'పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది' అనే నానుడి ప్రకారం కేవీ రమణ వైష్ణవశాఖలో జన్మించిన భక్తుడు. ముఖ్యంగా కలియుగ దైవం తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామికి పరమ భక్తుడు. అందుకే వీరు అలంకరించిన పదవుల అనుభవాలను మూటగట్టుకొని సప్తగిరులపై వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానానికి ఎగ్జిక్యూటివ్ అధికారిగా నాటి ప్రభుత్వం నియమించడం వలన ఆయన హృదయం పొంగిపోయింది. సంతోషం కట్టలు తెంచుకుంది. టీటీడీ చరిత్రలో కనీవినీ ఎరుగని నిర్వహణాధికారిగా, తొలి వైష్ణవుడిగా తిరుమల క్షేత్రాన్ని 'హరే శ్రీనివాసా!' అనుకుంటూ మెట్లు ఎక్కుతూ ఆనంద నిలయాన్ని చేరుకొని స్వామివారిని దర్శించి, నిర్వహణ బాధ్యతలు చేపట్టి ఎన్నో నూతన కార్యక్రమాలు, పథకాలు, సేవా కార్యక్రమాలు ప్రతిపాదనలు, ప్రణాళికలు తయారు చేసుకున్నారు. వాటికి పరీక్షలు పెట్టాడు ఆ శ్రీనివాసుడు. తన పరమ భక్తునికి పరిష్కారాలు కూడా స్వామియే చూపించగా, ప్రతి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. రమణ చేపట్టిన నూతన సేవా కార్యక్రమాలన్నీ తను రచించిన 'హరే శ్రీనివాసా!' అనే గ్రంథంలో 22 అధ్యాయాల్లో పొందుపరిచి భక్త సమాజం, పాఠకుల ముందుంచారు. 'అసాధ్యం' అనుకున్న మహా కార్యక్రమాలను రెండున్నరేండ్లలో 'సుసాధ్యం' చేసి చూపించిన ఏకైక కార్యనిర్వాహకులు

**డాక్టర్ కేవీ రమణాచారి.**

నిర్వహణాధికారిగా భక్తితోపాటు నిష్ఠను, ఆచారాలను, సంప్రదాయాలను పాటిస్తూ ప్రతిక్షణం స్వామిని స్మరిస్తూ, తరిస్తూ స్వామికి ఒక విన్నపం చేశారు. అదేమిటంటే భక్తులందరూ ఎన్నో ఇబ్బందులు, కష్టాలు ఓర్చుకొని వందల, వేల కిలోమీటర్ల దూరం నుంచి బస్సులు, రైళ్లు, కార్లు, విమానాలు, కాలినడకన ఆపసోపాలు పడుతూ స్వామి దర్శనానికి వచ్చి రెండు నిమిషాల దర్శనంతో తృప్తిచెందకుండా తిరుగు ప్రయాణం చేస్తున్నారు. ఈ విషయాన్ని పసిగట్టిన డాక్టర్ రమణ హృదయంలో ఒక మెరుపు మెరిసింది. 'స్వామీ సర్వశక్తిమంతుడవు కదా! ధనవంతుడవు కదా! నీ భక్తుల వద్దకు నీవే వెళ్లి సంతృప్తికరమైన దర్శనమిచ్చి వారిని ఆనందపరచవచ్చు కదా! తరంపజేయవచ్చు కదా!' అని ప్రాధేయపడ్డారు. అంతేకాదు, 'అఖండ దీపంలా.. అఖండ హరినామ సంకీర్తనతో భక్తులు గోవిందా.. గోవిందా..' అనే నామస్మరణతో సప్తగిరీశుని సన్నిధిలో ముక్తకంఠంతో ఒక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంకీర్తన భక్తి చైతన్య యాత్ర సుగమమైంది. రథయాత్రలు ఏర్పాటు చేయాలని 2007 డిసెంబర్ 20న 'కృతయుగ అవతారమైన వరాహ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రమైన సింహాచలమునకు, త్రేతాయుగ అవతారమూర్తి శ్రీరామచంద్రుడు ఉన్న భద్రాచల క్షేత్రమునకు, ద్వాపర యుగ అవతారమూర్తి శ్రీకృష్ణ పరమాత్మ వెలసిన కృష్ణా జిల్లాలోని మొవ్వ క్షేత్రానికి శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి మొదలగు స్వాముల వారి హస్తముల మీదుగా భక్తి చైతన్య యాత్రను ప్రారంభించారు. గోవిందా.. గోవిందా అనే నామస్మరణ హోరుతో మూడు రథాలు మూడు దిక్కులుగా అడుగులు వేస్తుంటే.. శ్రీనివాసా.. శ్రీనివాసా.. అంటుండగానే ఈవో రమణాచారితో సహా భక్తులందరి కళ్లవెంట ఆనందబాష్పాలు ఏరులై పారాయి. ఈ రథములు ప్రయాణించిన ప్రాంతాల్లో ప్రజలు, భక్తులు శ్రీవేంకటేశ్వర స్వామికి స్వాగతం పలుకుతూ, దారివెంట ముగ్గులు పరిచి, మామిడాకుల తోరణాలు, పూలమాలలు, తులసి మాలలతో స్వామిని అలంకరించుకుంటూ 'గోవిందా.. గోవిందా..' అంటూ, భజన చేస్తూ భక్తి పారవశ్యంలో తేలియాడారు. భక్తులు గుమ్మడికాయలు, పట్టువస్త్రాలు, కానుకలు కోకొల్లలుగా సమర్పించి స్వామిని దర్శించుకొని ఆనందించారు. శ్రీవేంకటేశ్వరుడు వారి ఇండ్లకు వచ్చినట్లుగా భావించారు. భక్తి చైతన్య యాత్రలు విజయవంతంగా జరిపించారు. టీటీడీ ఈవోగా కేవీ రమణచారి ఏ కార్యక్రమం చేపట్టి, సంకల్పం అనుకున్నా వెంటనే శ్రీనివాసుడు అనుగ్రహించాడు. వాటిలో భాగంగా వేద విశ్వవిద్యాలయం, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద సముదాయానికి విస్తరణ సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ ఉపన్యసిస్తూ డాక్టర్ కేవీ రమణచారి సేవలను సభాముఖంగా అభినందించారు. దీంతో వైఎస్ ప్రశంసాపూర్వకంగా భుజం తట్టడం తన ప్రాప్తమని, తనకు ఉత్సాహం, ఉల్లాసం కలిగిందని రమణ మనసులోని మాటను వెల్లడించారు. డాక్టర్ రమణకు హైదరాబాద్‌కు బదిలీ అయిన రోజు వీడ్కోలు పలికేందుకు టీటీడీ వివిధ సంఘాల ఉద్యోగులు, మరోవైపు సంగీత కళాకారులు, రంగస్థల కళాకారులు, హరికథా భాగవతారులు, పండితులు, సాహితీవేత్తలు, కవులు, క్రీడాకారులు అందరూ వేర్వేరు దారులతో బయల్దేరి పూలమాలలతో, స్వీటుబాక్సులతో రైల్వేస్టేషన్‌కు వచ్చి భావోద్వేగాలతో వీడ్కోలు పలికారు. వచ్చినవారందరికీ వినమ్రంగా కృతజ్ఞతలు తెలిపి, నమస్కరించి, సెలవు తీసుకొని వెంకటాద్రి రైలు ప్రయాణాన్ని 'హరే శ్రీనివాసా' అంటూ సాగించారు.

# ఎంతెంత దూరం..



మానసిక ఆరోగ్యం చిన్నప్పుడు ఎంతెంత దూరం ఆట ఆడే ఉంటారు గుర్తుందా? మన దేశంలో మానసిక ఆరోగ్య సేవల పరిస్థితి కూడా అలాగే ఉంది. కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు అన్నట్లు.. ప్రజల్లో ఉన్న అపోహలు, ప్రభుత్వాలు సరిగ్గా పట్టించుకోకపోవడం లాంటివి ఈ పరిస్థితి తెచ్చిపెడుతున్నాయి. రోజురోజుకీ మానసిక సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో మానసిక ఆరోగ్యం, సేవల అందుబాటు పై దృష్టి సారించకుంటే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ఏటా అక్టోబర్ 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం నిర్వహిస్తున్నారు. 'మానసిక సేవల అందుబాటు'ను ఈ ఏడాది థీమ్‌గా తీసుకున్నందున మన దేశంలో మానసిక ఆరోగ్య సేవల పరిస్థితిని పరిశీలిద్దాం. భారతదేశంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన పెరుగుతున్నప్పటికీ, అవసరమైన సేవలు ప్రజలకు అందుబాటులో లేకపోవడం ఒక పెద్ద సమస్య. ఈ అంతరం మానసిక సమస్యలతో బాధపడుతున్న వారికి సరైన చికిత్స అందకుండా అడ్డుకుంటున్నది. దీనివల్ల వారి పరిస్థితి మరింత దిగజారుతున్నది.

**నిపుణుల కొరత..**

భారతదేశంలో మానసిక ఆరోగ్య నిపుణుల కొరత తీవ్రంగా ఉంది. నేషనల్ మెంటల్ హెల్త్ సర్వే ప్రకారం ప్రతి లక్ష జనాభాకు సరాసరిన 0.7 మంది మానసిక వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారు. సైక్రియాట్రిస్ట్ లు 0.75, క్లినికల్ సైకాలజిస్టులు 0.07 అందుబాటులో ఉన్నారు. మన దేశంలో సైకాలజిస్టులకు ఇప్పటి వరకు చట్టపరమైన గుర్తింపు ప్రక్రియ లేకపోవడంతో వారికి సంబంధించిన లెక్కలు లేవు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం లక్ష మందికి కనీసం ముగ్గురు మానసిక వైద్య నిపుణులు ఉండాలి. ప్రపంచ సగటుతో పోలిస్తే మానసిక సేవలు మన దేశంలో చాలా తక్కువగా అందుబాటులో ఉన్నాయి.

**పట్టణ-గ్రామీణ వ్యత్యాసం..**

చాలావరకు మానసిక ఆరోగ్య నిపుణులు, క్లినిక్‌లు, దవాఖానలు పట్టణ ప్రాంతాలకే పరిమితమై ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మానసిక ఆరోగ్య నిపుణులు చాలా అరుదుగా ఉన్నారు దీనివల్ల గ్రామీణ ప్రజలు చికిత్స కోసం వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తున్నది. మానసిక ఆరోగ్య చికిత్సలు చాలా ఖరీదైనవి. ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు ఉన్నా వాటి కోసం ఎక్కువ కాలం వేచి ఉండాల్సి వస్తుంది. ప్రైవేట్ కౌన్సెలింగ్ సెషన్స్, చికిత్సలు సాధారణ మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా అందుబాటులో ఉండటం లేదు

**అపోహతో అనర్థం..**

సమాజంలో మానసిక అనారోగ్యంపై ఉన్న అపోహల కారణంగా చాలామంది సహాయం తీసుకోవడానికి భయపడుతున్నారు. మానసిక సమస్యలను బలహీనతగా లేదా పిచ్చిగా భావించడంతో ప్రజలు బహిరంగంగా మాట్లాడటానికి ఇష్టపడటం లేదు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ నివేదిక ప్రకారం చాలామంది మానసిక సమస్యలు ఉన్నా, కేవలం 10-12% మంది మాత్రమే చికిత్స పొందుతున్నారు. దేశ జనాభాలో 10.6 శాతం మందికి మానసిక సమస్యలు ఉన్నా 70 శాతం నుంచి 92 శాతం మంది సరైన చికిత్స తీసుకోవడం లేదు. దీనికి మానసిక ఆరోగ్య సేవలపై ఉన్న అపోహలే కారణం.

**సేవలపై శీతకన్ను..**

మానసిక ఆరోగ్య సేవల అందుబాటు లేకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. సైకియాట్రీ, సైకాలజీ కోర్సులకు తగినంత ప్రోత్సాహం లేకపోవడం, శిక్షణ పొందిన నిపుణులు అందుబాటులో లేకపోవడం ప్రధాన లోపం.

# సాహిత్య సాధనాలు.. ఉపకరణాలు

అంత పెద్దవి కాని మరికొన్ని సాహిత్య ఉపకరణాలను చూద్దాం. మానవీకరణ %మనిషి కానిదానికి అది ప్రాణం లేని వస్తువు కావచ్చు, లేదా అమూర్తమైన ఊహ కావచ్చు మనిషితనాన్ని ఆపాదించి చెప్పడం మానవీకరణ. కీట్స్ ఒక కవితలో, (మంచు కప్పిన శిఖరాలు నన్ను స్నేహరహిత దృక్కులతో చూశాయి) అంటాడు. ఇక ప్రాణం లేని టీకాకరణను ఉద్దేశిస్తూ ఎస్‌టీ కోలరిడ్జ్ ఒక కవితలో, (అప్సరా, టీకాకరణమా! దిగు కిందికి) అంటాడు. కవితలో మానవీకరణ పదే పదే వస్తే వాటిని %ఎవఅఅఱఅస్త్రం అంటారు. వీటిలో కొన్ని మెటానమీలు, కొన్ని సినిక్డికీలు అయ్యే అవకాశముంది.



తెలుగు కవిత్వంలో మానవీకరణ తరచుగా కనిపిస్తుంది. ఈ ఉదాహరణలు చూడండి. 'అక్కడ నిశ్శబ్ద సంగీతమేదో ఆలపిస్తోంది' %-% యెన్నం ఉపేందర్, 'ఈ కవిత్వం వెళ్ళిపోయి / నాలో నన్ను మిగలకుండా చేసింది' %-% కొప్పర్తి, 'ఉన్న ఇల్లు ముసలిదై/ పొటుకులు పెట్టి పెట్టి సీకిపాయె' %-% పులిపాటి గురుస్వామి, 'ఇళ్ళన్నీ తలుపులూ కిటికీలు మూసుకుంటాయి' %-% వరవరరావు, 'కవిత్వం బోనం ఎత్తుకున్నది' %-% సైబాబా, 'వాన ఒట్టి భోళా పిల్ల/ ఆకాశం నుంచి మోసుకొచ్చిన కబుర్లన్నీ/ వస్తూనే గల గలా చెప్పేస్తుంది' %-% విన్నకోట రవిశంకర్ చివరిదాంట్లో మొదటి పంక్తి మెటఫర్ కూడా అవుతుందని గమనించాలి. సైనెస్తీసియా (%ంఎఖువర్త్రవంఖు%) అంటే ఒక ఇంద్రియానుభవాన్ని మరొక ఇంద్రియానుభవంగా వర్ణించడం. రంగులను ధ్వనులకు, వాసనలను రంగులకు, ధ్వనులను వాసనలకుఇలా. నల్లని వాసనలు, బిగ్గరగా అరుస్తున్న రంగులు, ప్రకాశవంతమైన ధ్వనులు, తియ్యని సంగీతం మొదలైన వర్ణనలు సైనెస్తీషియాకు చెందుతాయి. అనాక్రనిజమ్‌లో ఒక వ్యక్తిని, వస్తువును లేదా సంఘటనను తప్పు అయిన చారిత్రక కాలంలో పొందుపరచడం ఉంటుంది. షేక్స్పియర్ తన ఒక రచనలో క్లియోపాత్రా, ఎలిజబెత్ కాలం నాటి 'రవిక'ను ధరించినట్టు చెప్పా డు. అదేవిధంగా జూలియస్ సీజర్ అనే నాటకంలో ప్రాచీన రోమ్ నగరంలో గంటలు కొట్టే గడియారాన్ని ప్రవేశపెట్టాడు. ఆ కాలానికి అది పొసగదు. అయితే ఇట్లాంటి వాటిని %జూశీవ్అఎ శ్రీఅఎవఅఎవ% కింద తీసుకుంటారు. కొందరు హాస్య రచయితలును తమ రచనలలో ఉద్దేశపూర్వకంగా వాడుకుంటారు. మార్క్ ట్వేన్ అనే తన చారిత్రక నవలలో దీన్ని విరివిగా ఉపయోగించాడు. పోర్ట్ మాంటో పదాలలో ఒక పదాన్ని మరొక పదంలోకి దూర్చడం జరుగుతుంది. ఉదాహరణకు,పోర్ట్ మాంటో అంటే రెండు విభాగాలున్న పెద్ద సూట్‌కేస్ అని అర్థం. ఈ సాహిత్య సాధనాన్ని మొదటిసారిగా ప్రవేశపెట్టినాడు %ఎబఎజ్ఞ్ఎ ణబఎజ్ఞ్ఎ. తెలుగు, ఇంగ్లిష్ అనే మాటలను మిశ్రమం చేస్తూ తెంగ్లిష్ అనే పదాన్ని ఇప్పుడు మనం వాడుతున్నాం. అదేవిధంగా బాలీవుడ్ (బొంబాయి ం హాలీవుడ్), టాలీవుడ్ (తెలుగు ం హాలీవుడ్)లు కూడా వ్యవహారంలో ఉన్నాయి. ఇవి పోర్ట్ మాంటో పదాలకు ఉదాహరణలు. స్పూనరిజంమరొక గమ్మత్తైన సాహిత్య సాధనం. ఇందులో సాధారణంగా రెండు పదాల మొదటి హల్లులు ఒకదాన్ని ఒకటి స్థానభ్రంశం చేస్తాయి. మచ్చుకు, బదులుకు బదులు అని రాయడం. మాలప్రాపిజం లాగా ఇవి కూడా కొన్నిసార్లు నవ్వును తెప్పిస్తాయని చెప్పవచ్చు. ఆక్స్‌ఫర్డ్‌లోని ఇటువంటి వాక్యాలను ఎక్కువగా ప్రయోగించేవాడట. అందుకే అతని పేరు మీద స్పూనరిజం వాడుకలోకి వచ్చింది.

**తెలుగులో ఉదాహరణలు:**

అచ్చుతప్పులుకు బదులు అప్పు తచ్చులు, కోటి విద్యలు కూటి కొరకేకు బదులు కూటి విద్యలు కోటి కొరకే వీటిని స్పూనరిజంగా పేర్కొనవచ్చు. ఒక విషయానికి ఉన్న ప్రాధాన్యాన్ని తక్కువ చేసి రాసే అండర్ స్టేట్‌మెంట్ మరొక సాహిత్య ఉపకరణం. మంచు తుపానులో చిక్కుకున్నప్పుడు కొంచెం చలిగా ఉంది అనడం, చావు తప్పి కన్ను లొట్టపోయిన పరిస్థితిని చిన్న ఆటంకం అని వ్యాఖ్యానించడం, క్రికెట్ మ్యాచ్‌లో డబుల్ సెంచరీ చేసి ఇవాళ నేను కొంచెం బాగానే ఆడాను అని చెప్పడం, పెద్ద గాయమైనప్పుడు కొంచెం గీరుకుపోయింది అనడం- ఇలాంటివన్నీ ఉదాహరణలు. అండర్ స్టేట్‌మెంట్‌ను అతిశయోక్తికి వ్యతిరేకమైనదిగా అభివర్ణించవచ్చు. ఎలిటోట్ అన్నది అండర్ స్టేట్‌మెంట్‌లోని ఒక ప్రత్యేకమైన రకం. అనే బదులు అని వ్యాఖ్యానించడం లిటోట్ అవుతుంది. 'రాజుగారి పెద్ద భార్య పతివ్రత అన్నట్టు' అనే సామెత అన్యాపదేశంగా ఏం చెప్తున్నది? రాజుగారి చిన్న భార్య పతివ్రత కాదు అనే కదా. కనుక ఇది లిటోట్. ఇలా ఆంగ్ల సాహిత్యంలో సాహిత్య సాధనాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. వీటిలో ఎక్కువ శాతాన్ని తెలుగు కవులు వాడుతున్నారు కూడా. కానీ, ఆ విషయం వారికి తెలియదు. కొన్నింటికి మనం తెలుగు పేర్లను పెట్టుకోలేదు. ఆంగ్లంలో ఉన్న సాహిత్య ఉపకరణాలన్నింటి గురించి రాస్తే ఒక పెద్ద గ్రంథమే అవుతుంది.

# తాత్విక చింతన, సత్యశోధన భైరప్ప సారాంశం

రచయితలు కేవలం రచయితలుగా మిగలకూడదు. తాత్వికులు కూడా అయి ఉండాలి. తిరుగుబాటుదారులు, దార్శనికులు కూడా అయి ఉండాలి. పరిశోధకులు, సత్యశోధకులు కూడా అయి ఉండాలి. అలా కానివారు కేవలం గుంపులో ఒకరిగా మాత్రమే మిగిలిపోతారు. అలా అయినవారు మాత్రమే చరిత్రలో నిలిచిపోతారు. కన్నడ రచయిత డాక్టర్ ఎస్.ఎల్. భైరప్ప అలా శాశ్వతంగా నిలిచి వెలిగే రచయిత. 'వంశవృక్ష' నవల సాంప్రదాయంపై తిరుగుబాటు. 'పర్వ' ఒక వాస్తవాన్వేషణ. 'మత్ దాన్' ఒక రాజకీయ నాటకీయత. 'ఆవరణ' రెండు మతాల ఘర్షణపై వ్యాఖ్య. నిజానికి భైరప్పను రచయిత అనడం కూడా ఒక పరిమితిలోకి ఆయనను కుదించి మాట్లాడటమే. కన్నడలో రాసే భారతీయ రచయిత అని ఆయన్ను సంబోధించడం న్యాయం. ఆయన రాసిన 24 నవలల్లో 7 నవలలు తెలుగులోకి అనువాదమయ్యాయి. దాదాపుగా ఆయన నవలలన్నీ హిందీ, మరాఠీ, ఆంగ్ల భాషల్లోకి తర్జుమా అయ్యాయి. పర్వ, గృహభంగం, వంశవృక్షం తెలుగులోనూ సాహిత్యకారులందరికీ పరిచయం ఉన్న రచనలు. దేశవ్యాప్త గణాంకాల్లో కూడా భైరప్ప నవలలు అత్యధికంగా అమ్ముడైన రచనలే. చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవడం పరిణతి అయితే అదే చరిత్రను తిరగరాయడం కూడా పరిణతే అన్న విశ్వాసంతోనే భైరప్ప రచనలు సాగాయి. నిజమైన చరిత్ర అన్వేషణ కోసం భైరప్ప సృజనాత్మక పరిధులను కూడా అధిగమించారు. వాస్తవాలకు దూరంగా ఉండటం వాస్తవాలను తెలుసుకోవడం కోసమే అంటాయి ఆయన రచనలు. వంశవృక్షం లాంటి నవలల నేపథ్యంలో ఆయనను సాంప్రదాయ వ్యతిరేకి అన్న నోళ్లే 'ఆవరణ' లాంటి నవలల నేపథ్యంలో ఆయనను హిందూత్వవాది అనడం గమ్మత్తయిన వ్యంగ్యం. ఆయన రచనల్లో మనిషి ఉనికి, జీవితార్థం, బాధ ఆనందాల మధ్య ఉన్న విరుద్ధ గమనాలు నిరంతరం పరిశీలనలో ఉండటమే బహుశా అందుకు కారణం కావచ్చు. ఒకవైపు సంప్రదాయ ధర్మశాస్త్రాలను, మూఢనమ్మకాల బంధనాలను ధిక్కరిస్తూనే, మరోవైపు సాంస్కృతిక మూలాలను గౌరవించే ధోరణి కూడా అందుకు కారణం కావచ్చు. అందుకే ఆవరణ నవలను తాత్కాలికంగా నిషేధించారు. ఈ సందర్భంగా ఆయన రచనలపై నిషేధాన్ని వ్యతిరేకిస్తూ సాహితీ ప్రియులు ఆందోళనకు దిగారు. ఈ తరహా నిషేధాలు సత్యాన్వేషణకు ఆటంకాలవుతాయని వారు నినదించారు. భైరప్ప మీద వచ్చి న విమర్శలు కూడా తక్కువేమీ లేవు. పర్వ, ఆవరణ నవలలు ఆయన మీద విమర్శలు కురవడానికి ప్రధాన కారణాలు. పర్వ, ఆవరణ నవలలు చాలామంది చదివిన నవలలే అయినప్పటికీ వాటి సారాంశాన్ని ప్రపంచం అర్థం చేసుకోలేదన్న భావాన్ని చాలా సందర్భాలలో వ్యక్తం చేశారు. పర్వ నవలలో మహాభారతాన్ని ఆయన తన కోణంలో చూసి ఆధునిక దృక్పథంతో పునర్వ్యాఖ్యానించారు. ధర్మం అంటే ఏమిటి, అది ఒకే రూపంలో అందరికీ వర్తిస్తుందా? అనే ప్రశ్నలే ఈ నవల ప్రధాన ఇతివృత్తం. మహాభారత పాత్రలన్నీ కేవలం అనుబంధ ముడిసరుకులే. ఇక్కడ భైరప్ప సంప్రదాయ పురాణ కథనాన్ని నమ్మకుండా, దానిని విచ్ఛిన్నం చేసి ఆధునిక ఘర్షణలతో అన్వయిస్తారు. మానవ విలువలు కాలానుగుణంగా మారవలసిందే కానీ, వాటి మూల సారాంశం సత్యాన్వేషణ, మానవ గౌరవం మాత్రం శాశ్వతమని ఆయన నమ్మకం. సాంప్రదాయ నవలా రూపాలకు భిన్నంగా ఆయన రాసిన మరో నవల సాక్షి. ఇక్కడ ఆయన మ్యాజికల్ రియలిజం లాంటి రూపం ఆశ్రయించారు. వంశవృక్షలో పితృస్వామ్యం, కుటుంబ పరంపర అనే సాంప్రదాయం వ్యక్తిగత స్వేచ్ఛను ఎలా నిరోధిస్తుందో చూపించారు. దాటు నవలలో కులవ్యవస్థ సామాజిక అసమానతలను తాత్విక దృష్టితో పరిశీలించారు. తంతు నవలలో భైరప్ప సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక అంశాలను ఒకదానితో ఒకటి అనుసంధానం చేస్తూ, సమాజంలోని సంక్లిష్టతలను తాత్విక దృక్పథంతో విశ్లేషించారు. 'భిత్తి' ఆయన ఆత్మకథ. తన జీవితంలో ఎదుర్కొన్న ప్రతి కష్టాన్నీ ఆయన ఈ రచనలో చేర్చారు. పేదరికం, ఆత్మీయుల మరణం, చదువుకోవడానికి పడ్డ కష్టాలన్నింటినీ తనదైన తాత్విక ధోరణిని కలిపి రచనగా చేశారు. ఆయన రచనలలో వ్యక్తమయ్యే తాత్వికత, సాంప్రదాయంపై ప్రశ్నలు, ధిక్కారం ఆయా పాత్రల వ్యక్తిగత పోరాటం మాత్రమే కాక సమాజపు ఆత్మవిశ్లేషణను ప్రతిబింబిస్తాయి. ఆయన విమర్శ అంధవిశ్వాసంపైనే గాని, జ్ఞానం, అన్వేషణ, ఆత్మ విచారణపై కాదు. ఆయన నవలలు సినిమాలుగా కూడా ప్రముఖమే. గిరీష్ కర్నాడ్, బీవీ కారంత్, గిరిష్ కాసరవల్లి, బసూ చటర్జీ వంటి నిపుణులు భైరప్ప నవలలను సినిమాలుగా మార్చారు. తెలుగులో బాపు దర్శకత్వంలో వచ్చిన వంశవృక్షం చాలు భైరప్ప కథలు ఎలా ఉంటాయో అంచనా వేయడానికి. దాతు, వంశవృక్ష, తబ్బలియు, నీనాదె మగనె, మత్‌దాన్, గృహభంగ నవలలు సినిమాలుగా వచ్చాయి. అనేక అవార్డులు సాధించిన భైరప్ప 'వ్యక్తులు అవార్డులకు గౌరవం తెస్తారే తప్ప అవార్డుల వల్ల వ్యక్తులకు గౌరవం రాదు' అన్నాడు. ఆయన లేని లోటు తీర్చలేనిది. సాహిత్యంలో ఆయన చిరంజీవి లాంటివాడు. రొడ్డకొట్టుడు నివాళులు సరిపోవు. ఆయన ధిక్కారాన్ని, ఆయన కోరుకున్న సామాజిక మరమ్మతులను మనం అర్థం చేసుకోనంత కాలం ఆయన అవసరం సమాజానికి ఉంటుంది. ఆయన రచనల సారం సమాజానికి వంటబట్టిన తర్వాత మనమే ఆయన రూపాలుగా స్థిరపడి ఆయనను శాశ్వతం చేస్తాం, చేయాలి కూడా. ఎందుకంటే ఆయన స్వయంగా అన్నాడు 'సత్యాన్ని అధిగమించి మేం సృజనకారులు అనే ముసుగు చాటున దాక్కునే హక్కు ఎవరికీ లేదు' అని. ఆయన అక్షరాలా అలా దాక్కోలేదు.



# వంటల్లో వేసే మసాలా దినుసు ఇది.. ఇలా తీసుకుంటే ఎన్నో లాభాలు..!

మనం మసాలా వంటకాలను చేసినప్పుడు అనేక రకాల పదార్థాలను ఉపయోగిస్తుంటాం. మసాలా వంటకాల్లో మసాలా పదార్థాలను విరివిగా వేస్తుంటాం. వాటిల్లో అనాస పువ్వు కూడా ఒకటి. దీన్నే స్టార్ అనిస్ ఫ్లవర్ అని కూడా పిలుస్తారు. దీన్ని వేయడం వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. స్టార్ అనిస్‌ను చైనా, వియత్నాం తదితర దేశాలకు చెందిన వారు కూడా ఉపయోగిస్తుంటారు. దీన్ని వారు సంప్రదాయ వైద్య విధానంలో ఔషధంగా వాడుతారు. మన దేశ సంప్రదాయ వైద్య విధానం అయిన ఆయుర్వేద ప్రకారం కూడా అనాస పువ్వు అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. ఇది మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో అనేక బయో యాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మనల్ని పలు రోగాల నుంచి రక్షిస్తాయి. ఇన్‌ఫెక్షన్లు నయం అయ్యేలా చేస్తాయి.

**ఇన్‌ఫెక్షన్లకు చెక్..**

అనాస పువ్వులో షికిమిక్ యాసిడ్ ఉంటుంది. ఇది అద్భుతమైన యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటుంది. ఫ్లూ తగ్గేందుకు వాడే ఔషధాల తయారీలో దీన్ని ఉపయోగిస్తారు. అనాస పువ్వును ఫార్మా కంపెనీలు కూడా ఉపయోగిస్తున్నాయి. ఇందులో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు అధికంగా ఉంటాయి. అనెథోల్ అనే ఫ్లేవనాయిడ్ ఈ పువ్వులో ఉంటుంది. ఇది బ్యాక్టీరియా, ఫంగస్ ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంలో సహాయం చేస్తుంది. అనాస పువ్వులో లినలూల్, క్వర్సెటిన్, గాలిక్ యాసిడ్ అనే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉత్పత్తి అయ్యే ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి, వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.



**జీర్ణ సమస్యలకు..**

అనాస పువ్వును జీర్ణ సమస్యలను తగ్గించే ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. ఇందులో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలను తగ్గిస్తుంది. భోజనం చేసిన తరువాత ఈ పువ్వును తీసుకుంటే ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. ఈ పువ్వులో ఉండే అనెథోల్ అనే సమ్మేళనం పిండి పదార్థాల మెటబాలిజంను మెరుగు పరుస్తుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. షుగర్ ఉన్నవారికి అనాస పువ్వు ఎంతో మేలు చేస్తుందని సైంటిస్టులు తమ పరిశోధనల్లో తేల్చారు. ఈ పువ్వులో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక ఇవి గుండె కణాలను ఆక్సీకరణ ఒత్తిడికి గురికాకుండా రక్షిస్తాయి. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె పోటు వచ్చే ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

**ఇలా తీసుకోవాలి..**

అనాస పువ్వును మీరు రోజూ చేసే వంటల్లో వేయవచ్చు. సూప్‌లు, చారు, ఇతర కూరల్లోనూ వేసి ఉపయోగించవచ్చు. గరం మసాలా పొడి తయారీలోనూ దీన్ని వాడుతారు. ఈ పువ్వు పొడిని నేరుగా ఆహారంపై చల్లి కూడా తినవచ్చు. సూప్‌లపై చల్లి తాగవచ్చు. స్టార్ అనిస్ పువ్వుతో టీ డికాషన్ తయారు చేసి తాగవచ్చు. అవసరం అనుకుంటే ఇందులో దాల్చిన చెక్క పొడి, అల్లం, యాలకులు వేసి మరిగించి తాగవచ్చు. ఈ పువ్వును తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు నుంచి ఉపశమనం పొందవచ్చు. జ్వరం నుంచి కూడా త్వరగా కోలుకుంటారు. అనాస పువ్వు మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందించే మాట వాస్తవమే అయినప్పటికీ దీన్ని రోజుకు ఒకసారి మాత్రమే తీసుకోవాలి. అధికంగా తీసుకోకూడదు. లేదంటే దుష్పరిణామాలు సంభవిస్తాయి. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు దీన్ని తీసుకోకూడదు. ఇలా జాగ్రత్తలను పాటిస్తూ అనాస పువ్వును తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

